

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 సంచిక : 107 తెలంగాణ ఆంధ్రప్రదేశ్ ఎడిటర్ : మహేష్ యాదవ్ 16-04-2026 పేజీలు :12 వెల :03/-


## జూన్‌కు రామ్ చరణ్ 'పెద్ది'



## కష్టపడి పని చేయండి



అమరావతి: తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల్లో పదవులు పొందిన నేతలందరికీ ముఖ్యమంత్రి, టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. సీనియర్లను గౌరవించుకుంటూ, కొత్తవారికి అవకాశం కల్పించామని ఆయన తెలిపారు.

## కేంద్రంపై విరుచుకుపడ్డ స్టాలిన్



న్యూఢిల్లీ/ చెన్నై, ఏప్రిల్ 15: నియోజక వర్గాల పునర్విభజన బిల్లు దేశంలో హాట్ టాపిక్ అయింది. లోకసభలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రవేశ పెట్టనున్న నేపథ్యంలో, తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తమిళనాడు అంతటా నల్ల జెండాల ప్రదర్శనకు పిలుపునిచ్చారు.ముఖ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత ఎం.కె. స్టాలిన్ కేంద్ర తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వాహనానికి తిప్పలే

(2025-26)లో బలమైన పనితీరును కనబరిచిన దేశీయ వాహన పరిశ్రమ.. పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధంతో ప్రతికూల పర్యవసానాలు ఎదుర్కొనే అవకాశం ఉందని భారత వాహన తయారీదారుల సమాఖ్య అధ్యక్షుడు శైలేష్ చంద్ర ఆందోళన వ్యక్తం చేశారు.

## డీలిమిటేషన్‌పై చిదంబరం ఆసక్తికర ట్వీట్



చెన్నై, ఏప్రిల్ 15: డీలిమిటేషన్‌పై గత వారం తాను వ్యక్తం చేసిన ఆందోళనలు ఇప్పుడు నిజమయ్యాయని కేంద్ర మాజీ మంత్రి పి. చిదంబరం తెలిపారు. ప్రస్తుతం 543గా ఉన్న లోక్‌సభ స్థానాలను 815కి పెంచే ప్రతిపాదన ఉందన్నారు. దీంతో తమిళనాడులో లోక్ సభ స్థానాలు 39 నుంచి 58కి పెరుగుతాయని కనిపిస్తున్నా.. అది ఒక అపోహ మాత్రమేనని చిదంబరం హెచ్చరించారు.

## బిహార్‌పై చెరగని ముద్ర



బిహార్ సీఎంగా సుదీర్ఘకాలంపాటు బాధ్యతలు నిర్వర్తించి మంగళవారం పదవికి రాజీనామా చేసిన నితీశ్ కుమార్.. ఆ రాష్ట్రంపై తనదైన ముద్ర వేసిన నాయకుడు. 20 ఏళ్ల పాటు సీఎంగా నితీశ్.రాజకీయాలు ఆ రాష్ట్రంలో ఒక తరానికి ముఖ్యమంత్రి అంటే నితీశేనంటే అతిశయోక్తి కాదు. 1970లలో దేశంలో ముఖ్యంగా హిందీ భాషా రాష్ట్రాల్లో సోషలిస్టు ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిశాయి.

## టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నారా లోకేష్



ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్‌ను పార్టీ కార్య నిర్వాహక అధ్యక్షుడిగా తెలుగు దేశం పార్టీ ప్రకటించింది. అలాగే పొలిట్ బ్యూరో, జాతీయ, రాష్ట్ర కమిటీలను కూడా పార్టీ ప్రకటించింది.

## మహిళా రిజర్వేషన్ల తీరును తప్పుబట్టిన రాహుల్



మహిళా రిజర్వేషన్లపై కేంద్రం తీరును రాహుల్ గాంధీ తప్పుబట్టారు. కేంద్రం ప్రతిపాదిస్తున్న సవరణ కేవలం అధికారం కోసమేనని అన్నారు. మహిళా రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ బేషరతుగా మద్దతు ఇస్తుందని తేల్చి చెప్పారు. బుధవారం బడ్జెట్ సమావేశాల సందర్భంగా రాహుల్ గాంధీ మాట్లాడుతూ.. కుల గణన లేకుండా మహిళా రిజర్వేషన్ల అమలులో పారదర్శకత ఉండదని అభిప్రాయపడ్డారు. చిన్న రాష్ట్రాల ప్రయోజనాలను కాపాడటమే తమ లక్ష్యమన్నారు. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో కుట్ర జరుగుతోందన్నారు. కుల గణన డేటాను విస్మరించడం అంటే బీసీ, ఎస్సీ, ఎస్టీల వాటాను దొంగిలించడమేనని అన్నారు. దక్షిణాది, ఈశాన్య రాష్ట్రాలకు అన్యాయం జరిగితే సహించబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ ఎంపీ జైరామ్ రమేష్ మాట్లాడుతూ.. 'మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు ఇస్తున్నాం. మహిళా రిజర్వేషన్లను 2023లోనే అమలు చేయమని కోరాం. మా విజ్ఞప్తిని ఏమాత్రం కేంద్ర ప్రభుత్వం పట్టించుకోలేదు. తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లో ఓటమి నిర్ధారణ కావడంతో, అర్ధాంతరంగా ఈ బిల్లును ప్రవేశపెట్టాలని అధికార బీజేపి భావిస్తోంది. డీలిమిటేషన్ ద్వారా నార్త్, ఈస్ట్, సౌత్, చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుంది. లోక్‌సభ 543 స్థానాల్లోనే మహిళా రిజర్వేషన్లు కల్పించాలి. నియోజకవర్గాల పునర్విభజన బిల్లును వ్యతిరేకిస్తాము' అని అన్నారు.'మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది.అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది.మహిళా రిజర్వేషన్లకు మేము వ్యతిరేకం కాదు. ప్రభుత్వం తెచ్చిన విధానమే తప్పు. రాజకీయ లబ్ధి కోసమే మహిళా రిజర్వేషన్ బిల్లును కేంద్రం తెరపైకి తెచ్చింది. నియోజకవర్గాల పునర్విభజన పేరుతో ప్రభుత్వం కుట్రలు చేస్తోంది. అస్సాం, జమ్మూ కాశ్మీర్‌లో జరిగినట్లే నియోజకవర్గాల విభజనలో అవకతవకలకు కేంద్రం యత్నిస్తోంది. మహిళా రిజర్వేషన్ల అమలులో జాప్యం చేయడానికే కేంద్రం సాకులు వెతుకుతోంది. ప్రభుత్వ వైఖరికి నిరసనగా విపక్షాలన్నీ ఐక్యంగా పోరాడతాయి' అని అన్నారు.

## గ్రామీణాభివృద్ధికి కొత్త దిశానిర్దేశం

- రాజేంద్రనగర్ టీజీ ఐఆర్డీలో మంత్రి సీతక్క సమీక్ష
- వినూత్న కార్యక్రమాలతో పల్లెల ప్రగతిని వేగవంతం చేయాలని ఆదేశం
- ప్రజాప్రతినిధులకు హక్కులు, బాధ్యతలపై స్పష్టమైన అవగాహన కల్పించాలి
- ఏజెన్సీ చట్టాలపై ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని మంత్రి సూచన



హైదరాబాద్, ఏప్రిల్ 15 తెలంగాణ రాష్ట్ర గ్రామీణాభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్న రాజేంద్రనగర్‌లోని టీజీ ఐఆర్డీ కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క బుధవారం సమగ్ర సమీక్ష నిర్వహించారు. సంస్థ నిర్వహిస్తున్న వివిధ శిక్షణ కార్యక్రమాలు, భవిష్యత్తు కార్యాచరణపై ఆమె ఉన్నతాధికారులతో సుదీర్ఘంగా చర్చించారు.

## నాటో కూటమి గతంలో లేదు- డొనాల్డ్ ట్రంప్



యుద్ధం చేసే విషయంలో, హర్మూజ్ జలసంధి ని తిరిగి తెరిపించే విషయంలో నాటో కూటమి నుంచి ఎలాంటి సాయం అందకపోవడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తంచేశారు. ఆ కూటమిపై ఇప్పటికే అనేకసార్లు విరుచుకుపడిన ఆయన.. తాజాగా మరోసారి ట్రూత్ సోషల్ వేదికగా విమర్శలు చేశారు.

## ఇరాన్‌కు రోజుకు రూ.4 వేల కోట్ల నష్టం



హార్మూజ్‌ను అమెరికా దిగ్బంధించడమే కారణం హార్మూజ్ జలసంధిలో ఇరాన్ నౌకాశ్రయాలను అమెరికా దిగ్బంధించడం వల్ల ఆ దేశానికి రోజుకు రూ.4,081 కోట్ల ఆర్థిక నష్టం జరగొచ్చని వాల్‌స్ట్రీట్ జర్నల్ అంచనా వేసింది. ఈ దిగ్బంధనం చమురు, ఎరువులు, ఆహారం ఇతర వస్తువుల సరఫరాకు అంతరాయం కలిగిస్తుందని.. అది ద్రవ్యోల్బణానికి దారి తీస్తుందని తెలిపింది.

## పాటలు తప్ప, స్కామ్‌లు తెలియవు -సింగర్ మంగ్లీ



హైదరాబాద్, ఏప్రిల్ 15: తనపై వస్తున్న ఆరోపణల కారణంగా చాలా నగిలి పోతున్నానని, స్కామ్‌లు తెలియవని సింగర్ మంగ్లీ అన్నారు. విచారణ చేసుకోవాలని.. తాను తప్పు చేసి ఉంటే ఎలాంటి శిక్షకైనా రెడీగా ఉన్నానని చెప్పారు. బుధవారం మంగ్లీ మీడియాతో మాట్లాడుతూ.. 'పేదరికం నుంచి వచ్చాను. బాధితులకు నేను అండగా ఉంటా. మధు నాయక్, హిమాకాంత్ రెడ్డి, రామావత్ మధు, సిద్ధు, సుబ్బారావుపై డీజీపీకి ఫిర్యాదు చేశాను' అని అన్నారు.సుభాక్షేత్ర బిజినెస్ అనే పేరుతో కంపెనీ ఏర్పాటు చేసి.. దానికి ఎండీగా ఉన్నది మధు. ప్రస్తుతం బాధితుడిగా మీడియాతో మాట్లాడుతున్న హిమాకాంత్ రెడ్డి ఆ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్నాడు. ఈ స్కామ్‌కి మంగ్లీకి ఎలాంటి సంబంధం లేదు' అని అన్నారు.

# గడివేముల కేజీబీవీ పాఠశాలలో ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచిన బాలికలు







**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం లో ఉన్నటువంటి కస్తూర్బా గాంధీ విశ్వవిద్యాలయం బాలికల పాఠశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం మరియు రెండో సంవత్సరానికి సంబంధించిన బాలికలు అత్యధికంగా మార్కులు సంపాదించి సత్తా చాటారు. ఈ కస్తూర్బాలలో కేవలం ఎంపీసీ గ్రూప్ కు సంబంధించి బాలికలు మాత్రమే విద్యను ఇక్కడ అభ్యసిస్తున్నారు ఇంటర్ సెకండియర్ 23 బాలికల గాను 19 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. సెకండ్ ఇయర్ కు సంబంధించిన అత్యధిక మార్కులతో ప్రతిభ కనబరిచిన బి.మానస ఎంపీసీ గ్రూపులో 955/1000, స్కూల్ టాపర్గా నిలిచినది, ఇంటర్ ఫస్టియర్ లో అత్యధిక మార్కుల సంపాదించిన డి.విష్ణు ప్రియ ఎంపీసీ గ్రూపులో 441/470 మార్కులు సాధించారు. మరియు 400 పైన ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు11 బాలికలు అత్యధిక మార్కులు ఇంటర్ రెండవ సంవత్సరం 83% శాతం, రెండో మొదటి సంవత్సరం 89 %శాతము విజయం సాధించారు.స్కూలు యాజమాన్యం అధ్యాపక బృందానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నాను (కేజీబివి) ప్రిన్సిపాల్ మేడం రూబిన అఫ్రీన్ తెలియజేశారు..

# నంద్యాల 32 వ వార్డులో రూ. 2.82 కోట్లతో అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

నంద్యాల పట్టణ పరిధిలోని 32 వ వార్డు (బొమ్మల సత్రం)లో భారీ ఎత్తున చేపట్టిన అభివృద్ధి పనులకు రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేశారు . ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం నంద్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యమని తెలిపారు . 32 వ వార్డులో గత కొంతకాలంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ సమస్యలను దృష్టిలో ఉంచుకుని, రూ. 2.5 కోట్లతో పటిష్టమైన సిమెంటు రోడ్లు మరియు డ్రైనేజీ వ్యవస్థను నిర్మిస్తున్నామని . అలాగే రాకపోకలకు ఇబ్బంది లేకుండా రూ. 32 లక్షలతో కల్వర్టును కూడా మంజూరు చేశామన్నారు. ఈ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడే ప్రసక్తి లేదని . అధికారులు పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించి, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. న్యాయశాఖ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత, నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని . కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో పనులు చేసి చూపిస్తున్నామన్నారు. వార్డు ప్రజలు కూడా అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని, ఎక్కడైనా సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నంద్యాల టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, 32వ వార్డు టిడిపి ఇంచార్జి కొండ శ్రీనివాస్ యాదవ్ , బూతు ఇంచార్జ్ పోల్ రెడ్డి , మిద్దె ఉసేని, ప్రసాద్ , సుబ్బయ్య, మహమ్మద్, రాజేంద్ర, రమణ, మరియు ఆర్ అండ్ బి , రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్థానిక టీడీపీ నాయకులు , పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాపై ఏపీ పోలీసుల ప్రత్యేక నిఘా.. భారీగా కేసుల నమోదు




**పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.**

సోషల్ మీడియా దుర్వినియోగంపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీవ్ర హెచ్చరిక. రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన వారిపై 1,549 కేసులు, 1,344 మంది అరెస్ట్. పర్యవేక్షణ కోసం ప్రత్యేకంగా సోషల్ మీడియా మానిటరింగ్ సెల్స్ ఏర్పాటు. పదేపదే తప్పు చేస్తే వ్యవస్థీకృత నేరాల కింద చర్యలు తప్పవని స్పష్టీకరణ. సామాజిక మాధ్యమాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా పోస్టులు పెట్టేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తీవ్రంగా హెచ్చరించారు. అసభ్యకరమైన, రాజకీయ ప్రేరేపిత, మత విద్వేషాలను రెచ్చగొట్టే పోస్టులు పెట్టేవారిని, వదంతులు వ్యాప్తి చేసేవారిని ఉపేక్షించేది లేదని ఓ పత్రికా ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాల్లో అసభ్యకరమైన, విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిపై ఇప్పటివరకు 1,549 కేసులు నమోదు చేసి 1,344 మందిని అరెస్టు చేశామని తెలిపారు. చట్టవిరుద్ధమైన 4,529 కంటెంట్‌లను తొలగించామని చెప్పారు. ఇలాంటి చర్యలను అరికట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేకంగా 'సోషల్ మీడియా మానిటరింగ్ సెల్స్' ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఎక్స్, ఇన్‌స్టాగ్రామ్ వంటి ప్లాట్‌ఫామ్‌లపై ఈ బృందాలు నిరంతరం నిఘా ఉంచుతాయని డీజీపీ పేర్కొన్నారు. పదేపదే ఈ తరహా నేరాలకు పాల్పడే వ్యక్తులు, సంఘటిత బృందాలపై భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్)లోని వ్యవస్థీకృత నేరాలకు సంబంధించిన కఠిన చట్టాలను ప్రయోగిస్తామని హెచ్చరించారు. తప్పుడు సమాచారంతో ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను సహించబోమని ఆయన తేల్చిచెప్పారు.

# ప్రముఖ మేకప్ కళాకారుడు,నంది అవార్డు గ్రహీత రామబ్రహ్మం ఆచారి మృతి

**రామబ్రహ్మం ఆచారి మృతి కళా రంగానికి తీరని లోటు:**

**కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ.**

**5 దశాబ్దాలుగా నంద్యాలలో విక్టోరియా రీడింగ్ రూమ్ దగ్గర శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకులు.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**

కళారాధన సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపక సభ్యుడు, నంద్యాల శ్రీరామ డ్రస్ కంపెనీ నిర్వాహకుడు,మూడు దశాబ్దాలుగా రెండు తెలుగు రాష్ట్రాలలో తెలుగు పద్య పౌరాణిక నాటకానికి విశిష్ట సేవలు అందించిన మేకప్ కళాకారుడు రామబ్రహ్మం ఆచారి ఇటీవల అనారోగ్యానికి గురై మంగళవారం హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగింది.గోపవరం గ్రామానికి చెందిన రామబ్రహ్మం ఆచారి మరియు తండ్రి శ్రీనివాస చారి, బాబాయ్ రామయ్య చారి, సోదరుడు బాలబ్రహ్మం ఆచారి శ్రీరామ అడ్రస్ కంపెనీ ద్వారా అనేక దశాబ్దాలుగా పద్య నాటక రంగానికి విశేష మైనటువంటి సేవలు అందించారు. 53 సంవత్సరాల వయసులోనే అకాల మృతి చెందిన రామబ్రహ్మం ఆచారి ఉత్తమ మేకప్ కు నంది పురస్కారం, కందుకూరి జిల్లా స్థాయి రంగస్థల పురస్కారం రాష్ట్ర ప్రభుత్వం నుండి అందుకున్నారు. వెంకటాచలం కాలనీలో ఉన్న రామబ్రహ్మం ఇంటి వద్ద కళారాధన ప్రధాన కార్యదర్శి డాక్టర్ రవి కృష్ణ , కళారాధన సాంస్కృతిక సంస్థ సభ్యులతో కలిసి రామబ్రహ్మం పార్థివ శరీరానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ రామబ్రహ్మం ఆచారి నంద్యాల కళారాధన, కడప సవేరా ఆర్ట్స్,కర్నూలు లలిత కళా సమితి, రెండు తెలుగు రాష్ట్రాలలో అనేక నాటక, సాంస్కృతిక సంస్థలు ప్రదర్శించిన వేలాది పౌరాణిక పద్య నాటకాలకు,చారిత్రక నాటకాలకు అవసరమైన తెరలు కట్టడం,మైకులు, లైటింగ్ ఏర్పాటు చేయడం, పాత్రలకు అవసరమైన దుస్తులు,ఆభరణాలు సమకూర్చి,రంగస్థలం అలంకరణ చేసి,పాత్రోచితంగా ఆహార్యం ( మేకప్) అందించిన రూపశిల్పిగా చేసిన కళా సేవలు కళాకారుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోతాయన్నారు. నంద్యాల కళారాధన సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నంది నాటకోత్సవాలలో రవీంద్ర భారతి హైదరాబాదులో ప్రదర్శించిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి చరిత్ర ,నిజామాబాద్ లో ప్రదర్శించిన రావణ ధాన్యమాలి, పార్వతీ పరిణయం వంటి నాటకాలకు పాత్రల రూపశిల్పిగా అద్భుతమైన మేకప్ అందించి ఆయా నాటకాలు



విజయవంతంగా ప్రదర్శించడానికి దోహదం చేసిన కళాకారుడు రామబ్రహ్మం ఆచారి అని డాక్టర్ రవి కృష్ణ తెలిపారు. ఈ నాటకాలు కేవలం నంది నాటకోత్సవాలలోనే కాకుండా రాష్ట్రంలో అనేక ప్రాంతాలలో ప్రదర్శనలు ఇచ్చిన సమయంలో వీరు అందించిన కళా సేవలు మరువలేనివన్నారు. రామబ్రహ్మం మృతి కళా రంగానికి ముఖ్యంగా పౌరాణిక పద్య నాటకానికి తీరని లోటుగా మిగిలిపోతుందన్నారు. రామబ్రహ్మం ఆత్మకు శాంతి కలగాలని,వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని ఆ నటరాజును కళారాధన ప్రార్థిస్తున్నదని తెలిపారు. బుధవారం నంద్యాలలో నిర్వహించిన అంత్య క్రియలలో అధిక సంఖ్యలో హాజరైన కళాకారులు అశ్రు నయనాలతో వీడ్కోలు పలికారు.

# ఇంటర్ ఫలితాలలో లోహిత టాపర్

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15:**



బండి ఆత్మకూరు ఆదర్శ పాఠశాలలో చదువుతున్న మధులోహిత ఇంటర్ ఫలితాలలో టాపర్గా నిలిచింది. బైపిసి విభాగంలో 98 మార్కులతో టాపర్గా నిలిచిందని ప్రిన్సిపాల్ సయ్యద్ ఆబుదుర్ రఫీ తెలిపారు. ప్రథమ ఏడాదిలో 84.7 ద్వితీయ ఏడాదిలో 92 శాతం ఉత్తీర్ణత నమోదయిందని ప్రిన్సిపాల్ తెలిపారు. ఎంపీసీలో 969 మార్కులు, సీఈసీ లో 932 మార్కులు వచ్చాయని తెలిపారు. కళాశాలలో తమ ఫలితాలు సాధించిన మదులోహితను ప్రిన్సిపాల్ తో పాటు కళాశాల బృందం అభినందించింది. కస్తూరిబా పాఠశాలలో కస్తూరిబా పాఠశాలలో ప్రథమ సంవత్సరం 31 మంది పరీక్షలు రాస్తే 29 మంది ఉత్తీర్ణులయ్యారు, 94 శాతం ఉత్తీర్ణత ను సాధించారు. ద్వితీయ సంవత్సరం 22 మంది పరీక్షలు రాస్తే 16 మంది పాసయ్యారు. ఇక్కడ 73 శాతం ఉత్తీర్ణత లభించిందని ప్రిన్సిపల్ ద్రాక్షాయని తెలిపారు.

# గడివేముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి జాతీయ స్థాయి ఎవరెస్ట్ బేస్ లైన్ క్యాంపుకు ఎన్నిక




**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**

నంద్యాల జిల్లా గడివేముల మండలం జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న గడివేముల గ్రామానికి చెందిన దూదేకుల నడిపి షావలి గారి కుమారుడు డి మౌలాలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గడివేముల నందు ప్రస్తుత సంవత్సరం 10వ తరగతి పరీక్షలు రాశాడు. డి మౌలాలి పదవ తరగతి విద్యార్థి జాతీయ స్థాయి ఎవరెస్ట్ బేస్ లైన్ క్యాంపుకు ఎన్నిక కావడం జరిగినది అందులో భాగంగా నిన్న మన విద్యాశాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ గారితో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది దీనికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందము హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేయడం జరిగినది. నంద్యాలలో జరిగినటువంటి ఎవరెస్టు బేస్ లైన్ క్యాంపు జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని జిల్లాస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఎన్నిక కావడం జరిగినది అక్కడి నుంచి గండికోటలో జరిగినటువంటి 25 రోజుల ట్రైనింగ్ తర్వాత కూడా ఉత్తమ ప్రతిభ కనబరచి రాష్ట్రస్థాయి జమ్మూ కాశ్మీర్ లడక్ లో జరిగే ఎటువంటి 10 రోజుల ట్రైనింగ్ క్యాంపుకు ఎన్నిక కావడం జరిగినది నేపాల్ లో నిర్వహించనున్నటువంటి జాతీయస్థాయి ఎవరెస్ట్ బేస్ లైన్ క్యాంపుకు ఎన్నిక కావడం జరిగినది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి 20 మంది క్రీడాకారులను ఎన్నుకోగా అందులో ఉమ్మడి కర్నూలు జిల్లా నుంచి ఏడు మంది సెలెక్ట్ కావడం జరిగినది పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందం తో పాటు భవిత సెంటర్ ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ పకీర్ సాహెబ్ గారు మరియు ఏ ఆంజనేయులు గారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు..

# తెలుగుదేశం పార్టీ తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.



తెలుగుదేశం పార్టీకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ ప్రకటించడం, పార్లమెంట్ లో మహిళా రిజర్వేషన్ బిల్లు సవరణకు ముందు ఒక పెద్ద సందేశం ఇచ్చినట్లయింది. తెలుగుదేశం పార్టీలో భారీ మార్పులో భాగంగా, టీడీపీ తన తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శిగా డాక్టర్ బైరెడ్డి శబరిని అధికారికంగా ప్రకటించారు. మంత్రి నారా లోకేష్ టీమ్ లోకి ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి. తెలుగుదేశం పార్టీ జాతీయ వర్కింగ్ ప్రసిడెంట్ గా రాష్ట్ర మంత్రి, నారా లోకేష్ ను ప్రకటించి, నారా లోకేష్ టీం లోకి తొలి మహిళా జాతీయ ప్రధాన కార్యదర్శి గా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని నియమించడం ప్రత్యేకం. నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరిని టీడీపీ జాతీయ ప్రధాన కార్య దర్శిగా నియమిస్తూ టీడీపీ అధిష్టానం బుధవారం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు టీడీపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఉత్తర్వులు జారీ చేశారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కి కీలక పదవి వరించడంతో నంద్యాల పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో డాక్టర్ బైరెడ్డి శబరి అనుచరులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ప్రధాన కార్యదర్శిని ప్రకటించింది. ఎంపీ రామ్ మోహన్ నాయుడు, కిలారు రాజేష్‌లతో పాటు డాక్టర్ బైరెడ్డి శబరిని జాతీయ ప్రధాన కార్యదర్శిగా ప్రకటించారు.

# ‘100 రోజుల జలధార’తో భూగర్భ జలాల పెంపు





**నంద్యాలలో నీటి కొరత నివారణకు సమగ్ర కార్యాచరణ.**
**వాగుల పునరుద్ధరణ, క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతంపై దృష్టి.**
**పెన్నా-కృష్ణా బేసిన్ల ఆధారంగా ప్రణాళికలు.**
**389 పనులతో నీటి నిర్వహణ యాక్షన్ ప్లాన్ సిద్ధం.**
**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ‘100 రోజుల జలధార’ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి, జిల్లాలో భూగర్భ జలాల మట్టాన్ని 3 నుండి 6 మీటర్ల వరకు పెంచాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో ‘100 రోజుల జలధార’ కార్యక్రమంపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఈ శివశంకర్ రెడ్డి, భూగర్భ జల అధికారి రఘురాం, డ్వామా పీడీ సూర్యనారాయణ, జలదార కార్యక్రమ ప్రత్యేక అధికారి లక్ష్మీకాంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ, ‘100 రోజుల జలధార’ కార్యక్రమాన్ని పకడ్బందీగా అమలు చేసి భూగర్భ జల మట్టాన్ని పెంచేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వాగుల పునరుద్ధరణ, క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతం, స్ట్రీమ్ కనెక్టివిటీ, భాగస్వామ్య భూగర్భ జలాల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. తేమగా లేని పొడి వాతావరణం.. నీటి కొరత సవాళ్లు నంద్యాల జిల్లాలో తేమగా లేని పొడి వాతావరణ పరిస్థితులు ఉండటంతో, భూగర్భ జలాలు ప్రధానంగా వర్షాధారంగా ఉంటున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. సాగు కోసం అధికంగా భూగర్భ జలాలపై ఆధారపడటం వల్ల అనేక మండలాల్లో నీటి మట్టాలు తగ్గిపోవడంతో పాటు కాలానుగుణంగా నీటి కొరత తీవ్రంగా మారుతోందన్నారు. పెన్నా – కృష్ణా బేసిన్ల ప్రాధాన్యం జిల్లాలో 70 శాతం విస్తీర్ణం పెన్నా బేసిన్ పరిధిలో ఉండగా, మిగిలిన 30 శాతం కృష్ణా బేసిన్‌లో ఉందన్నారు. కుందేరు, గుండ్లకమ్మ వంటి ఉపబేసిన్లు కీలక పాత్ర పోషిస్తున్నాయని, మొత్తం 46 మైక్రో బేసిన్ల ఆధారంగా సమగ్ర ప్రణాళికలు రూపొందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ట్యాంక్ క్యాస్కేడ్ వ్యవస్థల బలోపేతం జిల్లాలో 330 చెరువుల్లో 27 క్యాస్కేడ్ వ్యవస్థలు ఉండి, అవి 86 చెరువులను అనుసంధానిస్తున్నాయని తెలిపారు. క్యాస్కేడ్ కనెక్టివిటీ, స్ట్రీమ్ కనెక్టివిటీ మెరుగుపరచడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచే చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. 389 పనులతో యాక్షన్ ప్లాన్ సిద్ధం జిల్లాలో నీటి నిర్వహణకు సంబంధించి 389 పనులను గుర్తించి, ఫీడర్ ఛానళ్లు శుభ్రపరచడం, డీ–సిల్టింగ్, చెరువుల పునరుద్ధరణ వంటి చర్యలపై ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం 407 పనుల డేటా సేకరణ జరగగా, 155 పనులను ధృవీకరించి, మిగిలినవి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సమస్యలు – వెంటనే పరిష్కారం అవసరం కాలువలు గడ్డి, పిచ్చి మొక్కలతో నిండిపోవడం వల్ల నీటి ప్రవాహానికి ఆటంకం కలుగుతోందని, వీటి తొలగింపుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధి హామీ పథకం కింద జంగిల్ క్లీనింగ్ పనులను చేర్చే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాల సంక్షోభ మండలాలపై ప్రత్యేక దృష్టి జిల్లాలో 11 మండలాల్లో భూగర్భ జలాల సమస్య తీవ్రంగా ఉందని పేర్కొంటూ, పాణ్యం, డోన్, బేతంచెర్ల, బనగానపల్లి, సంజామల, కొలిమిగుండ్ల వంటి ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. రిడ్జ్ టు వ్యాలీ కాన్సెప్ట్ ద్వారా నీటి నిల్వను పెంచాలని తెలిపారు. ఫార్మ్ పాండ్స్, చెక్ డ్యామ్ ల వినియోగం ఇప్పటివరకు 22,221 ఫార్మ్ పాండ్స్, చెక్ డ్యామ్ ల ద్వారా నీటిని నిల్వ చేసినప్పటికీ, ఇంకా నిల్వ సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. చెరువుల మొత్తం నిల్వ సామర్థ్యం 5.5 టీఎంసీగా ఉన్నప్పటికీ, దీన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని సూచించారు. టెక్నాలజీ వినియోగం – పారదర్శకతకు ప్రాధాన్యం పనుల పురోగతిని యాప్ ద్వారా నమోదు చేయడంలో ఉన్న సాంకేతిక సమస్యలను త్వరగా పరిష్కరించాలని, జియో ట్యాగింగ్, రియల్ టైమ్ డేటా అప్డేట్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. అధికారులు కేవలం రికార్డులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలనలు చేయాలని సూచించారు. నీటి భద్రతే ప్రధాన లక్ష్యం జిల్లాలో నీటి వనరుల సమగ్ర వినియోగం, భూగర్భ జలాల రీచార్జ్, వాగుల పునరుద్ధరణ ద్వారా భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించడమే ప్రధాన లక్ష్యమని కలెక్టర్ జి. రాజకుమారి స్పష్టం చేశారు.

## జనగణన ఆన్లైన్లో నమోదు చేసుకునే అవకాశం

బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15 :



జనగణన విధానంలో గృహాలు స్వచ్ఛందంగా ఆన్లైన్ ద్వారా కుటుంబ వివరాలు నమోదు చేసుకుని అవకాశం కల్పించబడిందని బండి ఆత్మకూరు తాసిల్దార్ మరియు చార్జి సెన్సెస్ అధికారి పద్మావతమ్మ బుధవారం పేర్కొన్నారు. జనగణన 2027 స్వీయ లెక్కింపు సౌకర్యం ఈనెల 16 ఏప్రిల్ 2026 నుండి 30 ఏప్రిల్ వరకు జనగణన నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. 2027 లో భాగంగా ప్రజల సౌకర్యార్థం స్వీయ లెక్కింపు అనే కొత్త విధానాన్ని ప్రవేశపెట్టడం జరిగిందని పేర్కొన్నారు. కుటుంబ వివరాలను ఆన్లైన్ ద్వారా నమోదు చేసుకుని అవకాశం కల్పించబడిందని, ఈ కారణంగా గృహాలకు ఎన్యుమరేటర్ కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉండదన్నారు. అతి సులభంగా వేగంగా వివరాలను సమర్పించవచ్చునని అన్నారు. హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ సమయంలో పౌరులు తమ మొబైల్ నెంబర్ ద్వారా నమోదు చేసుకొని కుటుంబ సభ్యులు నివాస పరిస్థితిలు మౌలిక వసతులు తదితర వివరాలను నమోదు చేయవచ్చునని అన్నారు. సమర్పించిన సమాచారం సెన్సెస్ చట్టం ప్రకారం గోప్యంగా ఉంచబడుతుందని అన్నారు. ప్రజలందరూ ఈ డిజిటల్ సౌకర్యాన్ని వినియోగించుకొని ఖచ్చితమైన సమాచారాన్ని ఎన్యుమరేటర్లకు అందించాలని తాసిల్దార్ విజ్ఞప్తి చేశారు. స్వీయ లెక్కింపు చేయని గృహాలను కవర్ చేయడానికి ఎన్యుమరేటర్లు సందర్శిస్తారని, ప్రజలందరూ జన గణన 2027 ను విజయవంతంగా నిర్వహించేందుకు పూర్తి సహకారం అందించాలని తాసిల్దార్ విజ్ఞప్తి చేశారు.

# రాఘవేంద్ర లో శక్తి టీం





బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15:

అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా వ్యవహరించాలని శక్తి టీమ్ యాప్ బృందం విద్యార్థినిలకు సూచించింది. బుధవారం బండి ఆత్మకూరులోని రాఘవేంద్ర విద్యా మందిర్ విద్యార్థినిలకు యాప్ గురించి అవగాహన కల్పించారు. నంద్యాల ఎస్పీ ఆదేశాల మేరకు, అడిషనల్ ఎస్పీ ఉత్తర్వుల మేరకు శక్తి టీం బృందం హెడ్ కానిస్టేబుల్ డిఎన్ ప్రసాద్, వెంకటేశ్వర్లు, రఫీ,మహిళా పోలీస్ లక్ష్మీదేవి, విద్యార్థినిలకు నోటచ్, ఎమర్జెన్సీ 112 కాల్ గురించి వివరించారు. గుర్తుతెలియని వ్యక్తులతో జాగ్రత్తగా ఉండాలని, వారు ఏదైనా తినుబండారాలు, వస్తువులు ఇచ్చినచో, తినరాదని చెప్పారు. అమ్మాయిని పట్ల చెడుగా ప్రవర్తించినట్లయితే తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు తెలియజేప్పాలని, లేనిపక్షంలో 112 కు ఫోన్ చేయాలని చెప్పారు. అపరిచిత వ్యక్తులు అనుమానాస్పదంగా అనిపిస్తే పోలీసులకు వెంటనే సమాచారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులకు శక్తి యాప్ గురించి వివరించి శక్తి యాప్ డౌన్లోడ్ చేయించి వారికి అవగాహన కల్పించారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించిన గడివేముల శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల విద్యార్థిని కే. త్రివేణి




గడివేముల మండలం గని గ్రామానికి చెందిన కే.రాముడు కుమార్తె శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల నందు నర్సరీ నుండి పదవ తరగతి వరకు చదివి గత సంవత్సరం 10వ తరగతిలో 600కు గాను 573 మార్కులు సాధించి గడివేముల మండలంలో లో తృతీయ స్థానంలో నిలిచారు. ఈరోజు ఇంటర్ మొదటి సంవత్సరం వెలువడిన ఫలితాలలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు చైతన్య కాలేజీ నందు ఇంటర్ మొదటి సంవత్సరంలో ఎం.పీ.సీ గ్రూపులో 470 మార్కులకు గాను 467మార్కులు సాధించి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్టేట్ మూడవ ర్యాంకు సాధించిన కే. త్రివేణి నీ శ్రీ రాజరాజేశ్వరి ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎం రామేశ్వరరావు, మరియు పాఠశాల ఏవో ఎం రాఘవేంద్రరావు మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు అభినందించారు.

## సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు



పల్లె వెలుగు అమరావతి.

తెలుగుదేశం పార్టీ బుధవారం అధికారికంగా ప్రకటించిన పార్టీ పదవుల్లో తనకు తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా సేవ చేసే అవకాశాన్ని కల్పించినందుకు తెలుగుదేశం పార్టీ కి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాననీ, ఈ బాధ్యతను నాపై నమ్మకంతో అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు, అలాగే జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు. టీడీపీ బలోపేతం కోసం, ప్రజల సేవ కోసం పూర్తి నిబద్ధతతో, కృషితో ముందుకు సాగుతానని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు.

## వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలి: డాక్టర్ వెంకటరెడ్డి

మహానంది, పల్లె వెలుగు



వేసవిలో వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు పాటించాలని గాజులపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. ప్రజలు వడదెబ్బ తగలకుండా నీరు, కొబ్బరి నీళ్లు, మజ్జిగ, ద్రవ పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలన్నారు. రైతులు,పనులకి వెళ్లే వాళ్ళు ఉదయం 10 గంటల లోపు ముగించుకోవాలన్నారు. వడదెబ్బకు గురైతే వ్యక్తిని నీడ ప్రదేశానికి చేర్చి, చల్లని గాలి తగలేదా చూసి, తడిగుడ్డతో ఒళ్ళు మొత్తం తుడవాలన్నారు. మజ్జిగ లేదా ఓఆర్ఎస్ కలిసిన ద్రావణాన్ని తాగించాలన్నారు. వెంటనే ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకురావాలని తెలిపారు.ఎండకాలంలో నల్లటి వస్త్రాలు ధరించకూడదని, తెల్లటి కాటన్ వస్త్రాలు ధరించాలన్నారు. ఎక్కువ మోతాదులో నీరు తాగాలన్నారు. గర్భిణీలు, చిన్నపిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండలో వెళ్లాల్సి వస్తే గొడుగు, టోపీ ఉపయోగించుకోవాలని అన్నారు. అత్యవసరమైతే తప్ప బయటికి ఎవరు రావద్దు అని సూచించారు.

## టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్ నియామకం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నూతన కార్యవర్గంలో భాగంగా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా డాక్టర్ సంజీవ్ కుమార్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధిష్టానం అధికారిక ఉత్తర్వులను విడుదల చేసింది. వృత్తిరీత్యా వైద్యుడైన సంజీవ్ కుమార్, గత కొంతకాలంగా పార్టీ బలోపేతానికి అందిస్తున్న సేవలను గుర్తించిన నాయకత్వం ఆయనకు ఈ కీలక బాధ్యతలను అప్పగించింది. చంద్రబాబు, లోకేష్‌లకు కృతజ్ఞతలు తన నియామకంపై డాక్టర్ సంజీవ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతమే లక్ష్యం ఈ సందర్భంగా డాక్టర్ సంజీవ్ కుమార్ మాట్లాడుతూ.. “పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. రాబోయే రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేసేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తాను. నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతాను“ అని పేర్కొన్నారు. సంజీవ్ కుమార్ నియామకం పట్ల పార్టీ శ్రేణులు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

# సచివాలయ సిబ్బంది ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలి: జిల్లా కలెక్టర్







గైర్హాజరు, నిర్లక్ష్యంపై కఠిన చర్యలు.

ఆన్‌లైన్ హాజరు నమోదుపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి.

పి జి ఆర్ ఎస్ ఫిర్యాదులు సమయానికి పరిష్కరించాలి.

పారిశుధ్యంపై గ్రామస్థుల ఫిర్యాదులకు వెంటనే పరిష్కరించండి.

మహానంది, పల్లె వెలుగు

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సేవలు గ్రామస్థులకు సమర్థవంతంగా చేరాలంటే సచివాలయ సిబ్బంది ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. బుధవారం మహానంది మండలం తిమ్మాపురం, అబ్బీపురం గ్రామాలలోని స్వర్ణ గ్రామ సచివాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలో నిర్వహణ, సిబ్బంది పనితీరు, ప్రజలకు అందుతున్న సేవలపై కలెక్టర్ సమగ్రంగా ఆరా తీశారు. ముఖ్యంగా సిబ్బంది ఆన్‌లైన్ హాజరు నమోదును పరిశీలించి, విధులకు సమయానికి హాజరై బాధ్యతాయుతంగా సేవలు అందించాలని స్పష్టం చేశారు. హాజరు నమోదులో ఏవైనా లోపాలు, నిర్లక్ష్యం గమనించినట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకునేందుకు గ్రామస్తులతో మాట్లాడిన కలెక్టర్, సచివాలయ సిబ్బంది ప్రవర్తన, సేవల నాణ్యతపై ఫీడ్‌బ్యాక్ సేకరించారు. ప్రజల సమస్యలను సమయానికి పరిష్కరించడం ద్వారా ప్రభుత్వంపై నమ్మకం పెంచాలని సూచించారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ద్వారా వచ్చే వినతులను నిర్లక్ష్యం చేయకుండా, నిర్దిష్ట గడువులో పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. ప్రతి ఫిర్యాదును బాధ్యతగా తీసుకుని పారదర్శకంగా పరిష్కరించాలన్నారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులపై గ్రామస్తులు చేసిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని, వెంటనే అన్ని ప్రాంతాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓను ఆదేశించారు. సచివాలయ వ్యవస్థ ప్రజలకు మరింత చేరువ కావాలంటే క్రమశిక్షణ, బాధ్యతాయుత సేవా దృక్పథం కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభంగా, సమయానికి అందేలా ప్రతి సిబ్బంది కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌలా, సిబ్బంది పాల్గొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే లక్ష్యం: జిల్లాలో మరో 4 అన్న క్యాంటీన్లు ప్రారంభం





రూ.5 కే నాణ్యమైన భోజనం అందించడం హర్షణీయం: కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి

పాణ్యం నియోజకవర్గంలో మూడో క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి

రాష్ట్రవ్యాప్తంగా 266కు చేరిన అన్న క్యాంటీన్ల సంఖ్య

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో

జిల్లాలో పేద ప్రజల ఆకలి తీర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం మరో నాలుగు అన్న క్యాంటీన్లను అందుబాటులోకి తీసుకువచ్చింది. బుధవారం పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండల పరిధిలోని నంద్యాల చెక్ పోస్ట్ సమీపంలో రూ.61 లక్షలతో నిర్మించిన నూతన అన్న క్యాంటీన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి, ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, కుడా చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎమ్మెల్యే స్వయంగా ప్రజలకు భోజనం వడ్డించి, వారితో కలిసి కూర్చుని భోజనం చేశారు. రూ.5కే ఐదు రకాల వంటకాలు: కలెక్టర్ అనంతరం జిల్లా కలెక్టర్ ఏ. సిరి మాట్లాడుతూ.. జిల్లాలో ఇప్పటికే 11 అన్న క్యాంటీన్లు విజయవంతంగా నడుస్తున్నాయని, తాజా ప్రారంభంతో వాటి సంఖ్య పెరిగిందన్నారు. ఒక్కో భోజనానికి ప్రభుత్వం రూ.34, టిఫిన్‌కు రూ.22 భరిస్తూ ప్రజలకు కేవలం రూ.5కే నాణ్యమైన ఆహారాన్ని అందిస్తోందని తెలిపారు. అన్నం, పప్పు, సాంబార్, పెరుగు, పచ్చడి వంటి ఐదు రకాల వంటకాలతో కూడిన ఈ భోజనం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని, ప్రజా స్పందన (ాబఎశ్రీఱఎ౹ావతీఎవజ్ఱశీఅ)లో కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ఆమె కొనియాడారు. హామీ నెరవేర్చిన కూటమి ప్రభుత్వం: ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసిన రోజే అన్న క్యాంటీన్ల పునరుద్ధరణపై సంతకం చేసి తన చిత్తశుద్ధిని చాటుకున్నారని గుర్తుచేశారు. గత ప్రభుత్వం వీటిని మూసివేసినా, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా వీటిని విస్తరించిందన్నారు. నేడు ప్రారంభించిన 62 క్యాంటీన్లతో కలిపి రాష్ట్రంలో మొత్తం 266 క్యాంటీన్లు ప్రజలకు సేవలు అందిస్తున్నాయని, ఇప్పటివరకు సుమారు 8 కోట్ల 80 లక్షల మందికి భోజనం అందించినట్లు వివరించారు. నంద్యాల చెక్ పోస్ట్ వద్ద ఏర్పాటు చేసిన ఈ క్యాంటీన్ ఓర్వకల్లు, నందికొట్కూరు ప్రాంతాల నుండి వచ్చే పేదలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని పేర్కొన్నారు. భారీగా తరలివచ్చిన నేతలు, అధికారులు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ ఎస్.ఈ రమణమూర్తి, ఈఈ గుర్రప్ప యాదవ్, డిప్యూటీ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ఏఈ నాగ శేషారావు, జనసేన పార్టీ అధ్యక్షులు సురేష్ కుమార్ తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మైనారిటీలపై మరియు ఉర్దూ భాషపై తనదైన శైలిలో మరో సారి ప్రత్యేక చొరువ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

మైనార్టీలపై, వద్దు భాష పై ప్రత్యేక చొరవ

ఆదోని (పల్లె వెలుగు):







ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చరిత్రలో మొదటి సారి 100 శాతం బడ్జెట్ ఉపయోగిస్తూ (2025-26) ఉర్దూ అకాడమీ చరిత్ర సృష్టించటం ప్రశంసనీయం రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 36 ఉర్దూ అకాడమీ సెంటర్లకు దాదాపు 300 నూతన కంప్యూటర్లు కేటాయించి నూతన శకం ప్రారంభించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి కృతజ్ఞతాభివందనాలు తెలియజేస్తోంది. సీనియర్ టిడిపి నాయకులు మంత్రి ఎం ఎం డి ఫరూఖ్ అపార అనుభవం ఈ విజయానికి మరో ముఖ్య కారణం అర్హత కలిగిన వ్యక్తి అకాడమీ చైర్మెన్గా ఉంటే ఎటువంటి లబ్ది సమాజానికి జరుగుతుందో స్పష్టంగా చేతలలో చూపించిన ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ. దేశంలోనే ఉర్దూ భాష “మొహసిన్“ అనగా పరోపకారి చంద్రబాబు నాయుడు కాబట్టి ఆయన్ని మొహసినే ఉర్దూ నారా చంద్రబాబు నాయుడు అని ఉర్దూ భాష ప్రేమికులు ఆయన్ని ఎంతో ఇష్టంగా అభిమానంగా పిలుచుకుంటారనటంలో అతిశయోక్తి కాదు. రాబోయే రోజుల్లో ఉర్దూ అకాడమీ చైర్మన్ ఫరూక్ షిబ్లీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ఉర్దూ భాష పరిడవిల్లుతోందనటంలో అతిశయోక్తి లేదు.

# రికవరీ చేసిన 529 మొబైల్స్ (విలువ రూ. 1 కోటి 10 లక్షలు ) మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేసిన కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్






**పల్లెవెలుగు కర్నూల్ జిల్లా క్రైమ్**

జిల్లా పోలీసు కార్యాలయంలో " 4 వ విడత మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమం. ఇప్పటి వరకు మొత్తం 4 విడతలలో 2,402 మొబైల్స్ (రూ. 4 కోట్ల 8 లక్షల విలువ గల ఫోన్లు ) రికవరీ చేసి అందజేయడం జరిగింది. బుధవారం కర్నూలు సైబర్ ల్యాబ్ , కర్నూలు పోలీసులు రికవరీ చేసిన 529 మొబైల్ ఫోన్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ బాధితులకు అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో " మొబైల్ రికవరీ మేళా " కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మొబైల్ ఫోన్ల ను బాధిత ప్రజలకు అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ మీడియాతో మాట్లాడారు. ఈ రోజు కర్నూలు జిల్లా పోలీసులు , సైబర్ ల్యాబ్ పోలీసులు 4 వ విడతలో 529 ( విలువ రూ. 1 కోటి 10 లక్షలు) మొబైల్ ఫోన్లను రికవరీ చేశారన్నారు. ప్రజలు బస్సులు, రైళ్ళల లో ప్రయాణాలు చేసేటప్పుడు , రైల్వేస్టేషన్లు, జాతరలు, ఉత్సవాలలో ఇలా పలు చోట్ల మొబైల్స్ ను పోగోట్టుకుంటున్నారన్నారు. వాళ్ళ జేబులో నుండి పడిపోయి ఉండవచ్చు లేదా ఎవరైనా తెలియని వ్యక్తులు దొంగలించి ఉండొచ్చన్నారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహరాష్ట్ర, తెలంగాణ మరియు పలు జిల్లాల నుండి రికవరీ చేయడం జరిగిందన్నారు. జిల్లా ఎస్పీ వచ్చినప్పటినుంచి ఇప్పటి వరకు నాలుగు విడతలలో మొత్తం 2,402 మొబైల్స్ ( రూ. 4 కోట్ల 8 లక్షలు విలువ గల ఫోన్లు) అందజేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో 600 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు. రెండవ విడతలో 604 మొబైల్స్ రూ. 1 కోటి 30 లక్షలు. మూడవ విడతలో 669 మొబైల్స్ రూ. 1 కోటి 20 లక్షలు.నాలవ విడతలో 529 మొబైల్స్ రూ. 1 కోటి 10 లక్షలు. ఎవరైనా మొబైల్ పోగోట్టుకుంటే వెంటనే కర్నూలు పోలీసు వెబ్ సైట్ కు వెళ్ళి పోగోట్టుకున్న మొబైల్ ×వీజు వివరాలు తెలియజేస్తే సెల్ పోన్ రికవరీ చేసేందుకు కర్నూలు పోలీసులు కృషి చేస్తారన్నారు. ఈ పోలీసు సేవ కు ఏలాంటి రుసుము చెల్లించకుండా ఉచితం అని , మొబైల్ పోయిన తర్వాత బాధపడడం కంటే ఆ మొబైల్ ఫోన్ పోగోట్టుకోకుండా జాగ్రత్తలు పాటించడం మంచిదన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన కర్నూలు పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ప్రత్యేకంగా సైబర్ ల్యాబ్ పోలీసులను అభినందిస్తున్నామన్నారు. ఇటీవల కాలంలో మొబైల్ ఫోన్ అనేది మన జీవితంలో ఒక భాగంగా ఉందన్నారు. ప్రతి రోజూ ప్రతి పనిలో మొబైల్ ఉపయోగం ఉంటుందన్నారు. ఆన్ లైన్ బ్యాంకు ఖాతా వ్యవహరాలు పర్సనల్ వివరాలు, ఫోన్ నెంబర్లు, వ్యాపార లావా దేవిలు, అటాచ్ మెంట్స్, సెంటిమెంట్స్, ఇలా చాలా మిస్ అవుతూ ఉంటారన్నారు. మొబైల్స్ రికవరీ చేసిన పోలీసులను జిల్లా ఎస్పీ అభినందించి , ప్రశంసా పత్రాలు అందజేశారు. సెల్ ఫోన్ పోగోట్టుకున్న బాధితులు రికవరీ చేసి ఇచ్చినందుకు జిల్లా ఎస్పీకి సైబర్ ల్యాబ్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. కృతజ్ఞతలు తెలిపిన బాధితులు గణేష్ ఎమ్మిగనూరు నుండి పెద్దమర్రివీడుకు వెళు తున్నప్పుడు జేబులో నుండి నా మొబైల్ పోయింది. నా ఫోన్ ను కర్ణాటక లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. చిధానంద కోసిగి ప్రవేట్ స్కూల్ లో పని చేస్తున్నాను. వాకింగ్ కు వెళ్ళినప్పుడు కోసిగి లో నా మొబైల్ పొగోట్టుకున్నాను. మహరాష్ట్ర లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. సుధాకర్ వెల్దుర్తి మండలం, యాదర్ల గ్రామం లో వ్యవసాయం పని చేస్తున్నాను. ఉల్చాల గ్రామంలో జాతర జరుగుతున్నప్పుడు మొబైల్ పోయింది. నా మొబైల్ హైదరాబాద్ లో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. మల్లికార్జున కర్నూలు నేను హెల్త్ డిపార్ట్ మెంట్ లో పని చేస్తున్నాను కర్నూలు , రాజ్ విహార్ సెంటర్ లో బస్సు ఎక్కేటప్పుడు మొబైల్ పోయింది. నా మొబైల్ తమిళనాడులో రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. సుమంత్ కర్నూలు రెడ్డి గ్యారేజ్ వద్ద నేను మెకానిక్ పని చేస్తున్నాను కర్నూలు , నంద్యాల చెక్ పోస్టు వద్ద మొబైల్ పోయింది. మహారాష్ట్రలో మొబైల్ రికవరీ చేయడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. కె. శ్రీకాంత్ పత్తికొండ నేను బెంగుళూరు లో సాఫ్ట్ ఫేర్ ఇంజనీరింగ్ జాబ్ చేస్తున్నాను. మార్చి 15 న మా స్వగ్రామం పత్తికొండ, లక్ష్మీనగర్ లో దేవరకు వెళ్ళేటప్పుడు బైక్ పెట్రోల్ ట్యాంకర్ కవర్ లో మొబైల్ పెట్టి ఇంటి పైకి వెళ్ళి తాళం వేసి వచ్చేలోపే మొబైల్ పోయింది. నా మొబైల్ హైదరాబాద్ లో దొరకడం చాలా ఆనందంగా ఉందని జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు ఎస్పీతో పాటు కర్నూలు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, సిఐలు మధుసుధన్ రావు, శివశంకర్, సైబర్ ల్యాబ్ సిఐ మస్తాన్ , సైబర్ ల్యాబ్ టెక్నికల్ టీం పోలీసులు పాల్గొన్నారు.

# కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితాల్లో హవా













**పల్లెవెలుగు బేతంచెర్ల ప్రతినిధి ( ఏప్రిల్ 15 ):--**

బేతంచెర్ల పట్టణ సమీపంలో ఉన్న కస్తూరి బా పాఠశాల విద్యార్థులు ఇంటర్ పరీక్ష ఫలితల్లో ఉత్తమ ప్రతిభ కనపబరచి నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ అబిదా బేగం బుధవారం అన్నారు. మా పాఠశాల లో గ్రూప్ చదివిన విద్యార్థులు కీర్తన యాదవ్ 937/1000, రాణి 935,త్రిష 932,శాంతి 451, సోనియా 447,హరిత 444, సాధించినట్లు ఆమె తెలిపారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు మొత్తం 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలియజేశారు.







# విద్యార్థులకు బోధన అభ్యాస సామాగ్రి పంపిణీ



**నంద్యాల ప్రతినిధి. ఏప్రిల్ 15 (పల్లె వెలుగు ):**

నంద్యాల కు చెందిన పొన్నాపురం హైస్కూల్ హెచ్ ఎమ్ సూర్యపోగు ఐజయ్య (రిటైర్డ్) మోడల్ ప్రైమరీ స్కూల్ రాయమాల్పురం పాఠశాలకు 6000/- విలువైన1,2 తరగతుల విద్యార్థులకు అవసరమయ్యే బోధన అభ్యాస సామాగ్రి విరాళంగా లక్ష్మణ్ నాయక్ కు అందజేశారు.. ఈ సందర్భంగా ఐజయ్య విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ మీకు పాఠాలు అర్థం కాకుంటే ఉపాధ్యాయులకు మళ్ళీ అడగాలని ఒకవేళ మీకు తెలిసుంటే మీ మిత్రులకు చెప్పాలని మీకున్న్ననాన్ని పదిమందికి పంచాలని అలాగే విద్యార్థులకు మిమిక్రీ చేసి నవ్వించారు.. ఉపాధ్యాయులు సుజాత, ఓబయ్య, సత్యవతమ్మ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# మాన్యంభూముల వేలం పాటలోపెరిగిన ఆదాయం

**దొర్నిపాడుఏప్రిల్ 15 పల్లె వెలుగున్యూస్**



వేలంపాటలు నిర్వహిస్తున్న అధికారులు

మండలకేంద్రంలోని దొర్నిపాడు గ్రామంలో కొలువైన మాధవ స్వామి, గణాది చౌడేశ్వరి దేవి ఆలయభూముల కౌలు వేలంపాటలను ఈఓ వీరయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో,మాట్లాడుతూమాధవస్వామి ఆలయానికి చెందిన 49.61 ఎకరాలకు కౌలు వేలం నిర్వహించగా రూ.6.46లక్షలకు కౌలు పాడగ .గతేడాది రూ.5.25 లక్షలు వచ్చిందన్నారు, అలాగే శ్రీగణాధి, శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయానికి చెందిన 26.04 ఎకరాలకు గాను రూ.5.19లక్షలు రాగా గతేడాది రూ4.04లక్షలు వచ్చింది. రెండు ఆలయాలకు సంబంధించి రూ.2.36 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఈఓ తెలిపారు. కార్యక్రమలో టిడిపి నాయకులు,సిద్ధిసత్యనారాయణ, మాజీ సర్పంచ్ సిద్దినారాయణ నాయకులు హుసేని మాజీ ఆలయ ధర్మకర్త జంగిటి మల్లికార్జున, శీను దేవాదాయ ఇన్స్పెక్టర్ హరిచంద్రారెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీసీలో కళాశాల టాపర్ సునయన

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఏప్రిల్ 16:**



ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల ఫలితాలలో బండి ఆత్మకూరు ప్రభుత్వ కళాశాల విద్యార్థిని జి సునయన కళాశాల టాపర్గా నిలిచింది. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో సునయన 900 మార్కులు సాధించింది. బైపీసీలో ఎస్ యాస్మిన్ బేగం 903 మార్కులు, సీఈసీలో ఈ మాధవి 893 మార్కులు, జూనియర్ ఇంటర్ ఎంపీసీలో బీ భారతీయ 394 మార్కులు, బైపీసీ లో ఏ లక్ష్మీప్రసన్న 397 మార్కులు, సీఈసీలో ఏ చంద్రకాంత్ 350 క మార్కులు సాధించారు. ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 63 మంది గాను 40 మంది ఉత్తీర్ణులయ్యారని 63.5% సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 95 మందికి గాను 84 మంది ఉత్తీర్ణత సాధించగా 88.4 శాతం ఉత్తీర్ణత లభించిందని కళాశాల ప్రిన్సిపల్ వెంకటనారాయణ పేర్కొన్నారు.

## ఇంటర్ ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు టాప్





- మహేశ్వరి, అక్షయ

దొర్నిపాడు మండలంలోని అమ్మిరెడ్డినగరం గ్రామంలో గల కస్తూరిబా గాంధీ విద్యాలయంలో ఇంటర్ విద్యార్థులు మంచి ఫలితాలు సాధించి టాపర్ గ మహేశ్వరి, అక్షయ,లునిలిచినట్లు పాఠశాల ఎస్ఓ జయమని తెలిపారు,ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సంవత్సరం ఎంపీసీ విభాగంలో 20 మంది బాలికలకు 15 మంది ఉత్తీర్ణత సాధించారు. వీరిలో మహేశ్వరి 425 మార్కులు సాధించింది. అలాగే ద్వితీయ సంవత్సరంలో ఆరుగురు బాలికలు పరీక్షలు రాయగా ఇద్దరు పాస్ అయ్యారు. వీరిలో అక్షయ 876 మార్కులు అత్యధికంగా మార్కులు సాధించినట్లు ఆమె తెలిపారు, మంచి మార్కులుసాధించిపాఠశాలకు పేరు తెచ్చినబాలికలనుఎస్ఓ జయమణి అభినందించారు.

## కర్నూలు జీజీహెచ్‌లో అద్భుతం: 75 ఏళ్ల వృద్ధుడికి అరుదైన 'భారీ ట్యూమర్' తొలగింపు

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో



కర్నూలు మెడికల్ కాలేజీ అనుబంధ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి వైద్యులు తమ ప్రతిభతో మరో అరుదైన ఘనతను సాధించారు. ప్రాణాంతకమైన స్థితిలో ఉన్న ఓ వృద్ధుడికి అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించి, సుమారు 30 సెం.మీ x 20 సెం.మీ పరిమాణంలో ఉన్న భారీ ట్యూమర్‌ను తొలగించారు.కేసు వివరాలు: కర్నూలు జిల్లా కొత్త బురుజు ప్రాంతానికి చెందిన ముత్తయ్య (75) అనే వృద్ధుడు గత కొన్ని రోజులుగా కడుపునొప్పి, వాపుతో బాధపడుతూ ఈ నెల 6వ తేదీన ఆసుపత్రిలో చేరారు. జనరల్ సర్జరీ విభాగపు ఫస్ట్ యూనిట్ వైద్యులు అతనికి వివిధ రకాల పరీక్షలు నిర్వహించగా, పొట్ట వెనుక భాగంలో భారీ ట్యూమర్ ఉన్నట్లు గుర్తించారు. సవాలుతో కూడుకున్న శస్త్రచికిత్స: ఈ ట్యూమర్ కిడ్నీ వంటి కీలక అవయవాలకు అతి సమీపంలో ఉండటంతో శస్త్రచికిత్స చేయడం అత్యంత ప్రమాదకరంగా మారింది. అయినప్పటికీ, సర్జరీ విభాగపు హెడ్ డా. హరిచరణ్ నేతృత్వంలోని వైద్య బృందం మూడు గంటల పాటు శ్రమించి ఈ క్లిష్టమైన ఆపరేషన్‌ను పూర్తి చేసింది. ట్యూమర్‌ను పూర్తిగా తొలగించడమే కాకుండా, కిడ్నీపై అవసరమైన వైద్య జోక్యం చేసుకుని రోగి ప్రాణాలను కాపాడారు. ప్రస్తుతం రోగి కోలుకుంటున్నట్లు వైద్యులు తెలిపారు. వైద్య బృందం: ఈ ఆపరేషన్‌లో పాల్గొన్న ముఖ్యులు: సర్జరీ విభాగం: వైస్ ప్రిన్సిపల్ & హెచ్ఓడీ డా. హరి చరణ్, అసోసియేట్ డాక్టర్ విజయబాబు, క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ డాక్టర్ నరేష్, అసిస్టెంట్లు డాక్టర్ మహేష్, తజ్మహల్ హుస్సేన్. అనస్తీసియా విభాగం: ప్రొఫెసర్ డాక్టర్ రామ శివ నాయక్, డాక్టర్ అరుణలత, డాక్టర్ భార్గవ్. అభినందనల జల్లు:అరుదైన శస్త్రచికిత్సను విజయవంతం చేసిన వైద్యులను అడిషనల్ డీఎంఈ మరియు ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు ప్రత్యేకంగా అభినందించారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకం కింద రోగికి ఎటువంటి ఖర్చు లేకుండా, పూర్తిగా ఉచితంగా ఈ వైద్య సేవలు అందించడం జరిగిందని డాక్టర్ హరిచరణ్ పేర్కొన్నారు.

## ఎస్ ఏ ఏ పి 2026, డ్రాగెన్ బోటింగ్ లో స్టేట్ లెవెల్ లో విజయభేరి మ్రోగించిన విద్యార్థుల మరియు వారి తల్లిదండ్రులను సన్మానించిన బాల అకాడమీ





పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల పట్టణంలోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమీ రవీంద్ర హాయ్ స్కూల్ పాఠశాల విద్యార్థినులు 12-04-26 వ తేదిన విజయవాడ లోని కృష్ణ నదిలో ఎఫ్ ఏ ఏ పి అధ్యర్వంలో స్టేట్ లెవెల్ లో జరిగిన డ్రాగెన్ బోటింగ్ కంపిటిషయాన్ లో అండర్ 15 విభాగములో ద్వితీయా స్థానములో బహుమతి సాధించారు. ఎస్ ఏ ఏ పి డైరెక్టర్ చేతుల మీదుగా బహుమతులను, ప్రశంస పత్రాలను అందుకొన్నారు. విజేతలుగా నిలచిన బాల అకాడమీ పాఠశాల విద్యార్థినీలు మనోజ్ఞ, షణ్ముఖ ప్రియ, ఆఫ్రాన్, ముస్కాన్, జోహార్ ఖాన్, సత్యవైష్ణవి, శ్రీవిద్యలను పాఠశాల డైరెక్టర్ ఎం జి వి రవీంద్రనాథ్ , కరస్పాండెంట్ మాధవీలత ప్రత్యేకమైన అభినందనలు తెలియజేసి విద్యార్థినులను వారి తల్లిదండ్రులను సన్మానించారు. ముందుముందు ఇంకా ఎన్నో విజయాలను సాధించాలని కోరుతూ, విద్యార్థినుల తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు ధన్యవదములను తెలియజేశారు.

# ఖాళీ జాగా కనిపిస్తే కబ్జా







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక కూరగాయల మార్కెట్ నందు ఖాళీ జాగా కనిపిస్తే డేగ లాగా కబ్జాదారులు కబ్జాకు పాల్పడుతున్నారని వ్యాపారస్తులు తెలిపారు. ఈ సందర్భంగా కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు మాట్లాడుతూ.... నంద్యాల పట్టణంలో కొందరు వ్యక్తులు ఖాళీ స్థలాలను వెతికి డేగ లాగా వాలి పట్టణంలో ఖాళీజగా ఎక్కడ కనబడితే అక్కడ కబ్జాకు పాల్పడుతున్నారని వ్యాపారస్తులు తెలిపారు. కొన్ని సంవత్సరాల నుండి నంద్యాల కూరగాయల మార్కెట్లో తామ పెద్దల నుండి వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబం పోషించుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి షాపు ముందు ఖాళీగా జగ ఉంటుందని వ్యాపారస్తులు రూమ్ లో ఉన్న సరుకులు ఖాళీ జగాలో బయట వేసుకొని అమ్మకాలు చేసుకుంటున్నారని, అటువంటి ఖాళీ స్థలాలను కొందరు వ్యక్తులు పనిగట్టుకోని ఖాళీ జగాను వెతికి కబ్జాకు పాల్పడుతున్నారని, కూరగాయల మార్కెట్ వ్యాపారస్తుల నుండి విమర్శలు బాహాటముగా వినిపిస్తున్నాయి. కొంతమంది కబ్జాదారులు వ్యాపారస్తుల పక్కన ఉన్న ఖాళీ స్థలం పై కన్నేసి కబ్జాకు పాల్పడుతున్నట్లు కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు వాపోతున్నారు . కూరగాయల మార్కెట్లో దౌర్జన్యముగా కబ్జాకు కబ్జాదారులు పాల్పడుతున్న విషయం అధికారుల దృష్టికి కూడా తీసుకో వెళ్లడం జరిగిందని, అధికారులు ఇంతవరకు ఏమాత్రం స్పందించడం లేదని, కబ్జాదారులపై ఎటువంటి చర్యలు తీసుకున్నారో తెలియదని, కూరగాయల మార్కెట్లో కబ్జాదారులు కబ్జాకు పాల్పడి అల్లర్లు సృష్టించాలని ఉద్దేశముతోనే పట్టణములో ఎక్కడ పడితే అక్కడ కబ్జాలకు పాల్పడుతున్నారని వ్యాపారస్తుల నుండి గుసగుసలు వినిపిస్తున్నాయి. ఇలా పట్టణంలో కబ్జాలకు పాల్పడితే పట్టణ ప్రజలు చూస్తూ ఊరుకుండరని, పట్టణ ప్రజలు, కూరగాయల మార్కెట్ వ్యాపారస్తులు కబ్జాదారులకు గుణపాఠం చెప్పవలసిన సమయం త్వరలో ఆసన్నం అవుతుందని అన్నారు. కూరగాయల మార్కెట్లో కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు వారిని గుర్తించి కబ్జాలకు పాల్పడకుండా అల్లర్లు సృష్టించకుండా వారిపై చర్యలు తీసుకోని పట్టణంలో గాని, నంద్యాల కూరగాయల మార్కెట్లో గాని కబ్జాదారులు కబ్జాలకు పాల్పడకుండా కబ్జాదారులపై తగిన చర్యలు తీసుకుంటూ కూరగాయల మార్కెట్లో వ్యాపారం నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు న్యాయం జరిగేలా ప్రభుత్వ అధికారులు చూడాలని వ్యాపారస్తులు కోరుకుంటున్నారు.

# 17వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి







కార్మికుల హక్కుల రక్షణ కోసం నంద్యాలలో మహాసభలు సిఐటియు.

ఆదోని (పల్లె వెలుగు):

ఈరోజు ఆదోని పట్టణం లో సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయం నందు పట్టణ అధ్యక్షులు పిఎస్ గోపాల్ జండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు పట్టణ కార్యదర్శి తిప్పన్న మాట్లాడుతూ సిఐటియు రాష్ట్ర మహాసభలు ఈనెల 17 18 19 తేదీలలో నంద్యాలలో జరుగుతున్నాయని, భారీ బహిరంగ సభ 17వ తేదీ నంద్యాల పట్టణంలో ఉంటుందని ఈ మహాసభలను జయప్రదం చేయడానికి కార్మికులందరూ సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్మికుల హక్కుల కోసం ఉద్యోగుల రక్షణ కోసం సిఐటియు ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తుందని అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తుందని అన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన ఒప్పందాలు ప్రకారం అంగనవాడి, ఆశా, మున్సిపాలిటీ, పంచాయతీ తదితర స్కీం వర్కర్లకు వేతనాలు పెంచుతామన్న హామీని రెండు సంవత్సరాలు పూర్తయిన అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కావున ఇప్పటికైనా వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగ కార్మికులైన ఆటో భవన నిర్మాణం అమాలి తదితర వారికి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నంద్యాలలో జరుగు రాష్ట్ర మహాసభలలో ఆందోళన పోరాటాలు రూపొందించుకోవడం జరుగుతుందని. అదేవిధంగా 17వ తేదీ పెద్ద ఎత్తున నంద్యాలలో కార్మికుల బహిరంగ సభ ఉంటుందని కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆటో ప్రసాదు వెంకటేశు రామంజి అన్వర్, కాజా, తదితరులు పాల్గొన్నారు.

# తిమ్మాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ








విధుల పట్ల నిర్లక్ష్యంపై ఆగ్రహం

మహానంది, పల్లె వెలుగు

మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు వైద్యులు, ఒక ల్యాబ్ టెక్నీషియన్, ఒక ఫార్మసిస్ట్ విధులకు హాజరు కాకపోవడంతో వారి నిర్లక్ష్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఎంపీహెచ్ఈవో ముగ్గురు సిబ్బంది తరుపున మూమెంట్ రిజిష్టర్లో రాసి సంతకాలు చేసి ఉండటాన్ని గమనించారు. ఈ విషయంపై ఆయన అక్కడే కలెక్టర్కు వివరణ ఇచ్చుకున్నారు. ఇతర వైద్యసిబ్బంది లోపాలను సైతం గుర్తించి ప్రశ్నించారు. ప్రజలకు నాణ్యమైన వైద్యసదుపాయాలను కల్పించి సేవలు చేయడానికి చూపుతున్న నిర్లక్ష్యంపై ఆమె అసంతృప్తి వ్యక్తం చేశారు. వైద్యాధికారులు అబ్బీపురం సచివాలయంలో కలెక్టర్ను కలిసి సంజాయిషీ చెప్పుకున్నారు.కలెక్టర్ వారిని మందలించారు. సంబంధిత ఐదుగురు సిబ్బందిపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు.ఆసుపత్రిలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా చూడాలన్నారు.పరిసరాల్లో పరిశుభ్రతను కచ్చితంగా పాటించాలని సూచించారు.

# జిల్లావ్యాప్తంగా విస్తృతంగా విజిబుల్ పోలీసింగ్





నేర నియంతరణ, ప్రజల భద్రతకు భరోసా.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన ... నిబంధనలు ఉల్లంఘించిన వారిపై జరిమాన.

పల్లె వెలుగు నంద్యాల క్రైమ్.

నంద్యాల జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణకు, శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు విజిబుల్ పోలీసింగ్ ను బలోపేతం చేయాలని జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ ఐపీఎస్ ఆదేశాలమేరకు పోలీస్ అధికారులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ, నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. జిల్లావ్యాప్తంగా విస్తృతంగా వాహనాల తనిఖీలు...అనుమానాస్పద వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. రహదారి భద్రత నిబంధనలు... ఉల్లంఘనలపై చర్యలు... రహదారి భద్రతపై అవగాహన కల్పించడం, ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. మైనర్ డ్రైవింగ్ చేయకూడదని, సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే, ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేస్తున్నారు. సైబర్ నేరాలు,మహిళల భద్రత మొదలగు వాటిపై అవగాహన కల్పించడంతో పాటు ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే వెంటనే స్దానిక పోలీసులకు గాని, డయల్ 112 కు గాని లేదా డయల్ 100 గాని సమాచారం ఇవ్వాలని సూచిస్తున్నారు.

# పోరుమామిళ్ల మండల సర్వసభ్య సమావేశం జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ కీలక సూచనలు




పోరుమామిళ్ల, ఏప్రిల్ 15 (పల్లె వెలుగు)

పోరుమామిళ్ల మండలంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్ పాల్గొని పలు ముఖ్య అంశాలపై మాట్లాడారు. మండల అభివృద్ధికి సంబంధించిన సమస్యలను సమగ్రంగా చర్చించాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ముఖ్యంగా రేషన్ కార్డుల విషయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ప్రస్తుతం కార్డుల్లో కొత్త పేర్లు చేర్చుకునే అవకాశమే ఉందని, కానీ అవసరం లేని పేర్లను తొలగించే అవకాశం లేకపోవడంతో చాలా మంది ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యపై ప్రభుత్వం దృష్టి సారించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే పోరుమామిళ్ల మండల పరిధిలోని టేకూరు పేటకు చెందిన సర్వే నంబర్ 676లో ఉన్న దళిత ఎస్సీ ఎస్టీ మైనారిటీ బిసి ల వ్యవసాయ భూముల సోలార్ కంపెనీకి అప్పగించడం సరైన నిర్ణయం కాదని ముత్యాల ప్రసాద్ అభిప్రాయపడ్డారు. ఈ భూముల్లో ఇప్పటికే పలువురు రైతులు పలు రకాల పంటలు సాగు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి రైతులకు న్యాయం చేయాలని ఆయన అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తాసీన్, ఉపాధ్యక్షులు సి. బాషా, రాజశేఖర్ చెన్ను, తహసీల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు, ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి, ఎంపిటీసీలు మరియు వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటీలో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా యనమల సుధాకర్ నియామకం

పోరుమామిళ్ల, ఏప్రిల్ 15 (పల్లె వెలుగు)



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం రాష్ట్ర కమిటీలో పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడుని రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శిగా నియమించినట్లు యనమల సుధాకర్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం కష్టపడిన వారిని గుర్తిస్తూ రాష్ట్ర పోలిట్ బ్యూరో కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని అందులో రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శిగా నన్ను ఎన్నుకోవడం సంతోషంగా ఉందన్నారు. పార్టీ కోసం పార్టీ బలోపేతం కోసం నా వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ బాబు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, తెలుగుదేశం నాయకులకి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

# క్రీడల్లో గెలుపోటములు సహజం -డీజీపీ శివధర్ రెడ్డి

తాండూర్, ఏప్రిల్ 15 : (పల్లె వెలుగు)



క్రీడల్లో గెలుపోటములు సహజమని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి అన్నారు. తాండూర్ మండలంలోని బోయపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మాసాడి సాయిచరణ్ ఆధ్వర్యంలో తన తాత మాసాడి రామయ్య స్మారక క్రికెట్ పోటీలను ఆదివారం నిర్వహించారు. ఆదివారం చివరి మ్యాచ్ కు డీజీపీ శివధర్ రెడ్డి మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్, ఎమ్మెల్యే వినోదతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై విజేతగా నిలిచిన అచ్చలాపూర్ జట్టుకు రూ. 40వేలు, రన్నర్ గా నిలిచిన బోయపల్లి జట్టుకు రూ.20వేల నగదు బహుమతులతో పాటు ట్రోఫీలను అందజేశారు. ఆయన మాట్లాడుతూ గతంలో ఈ ప్రాంతంలో ఆయన పని చేసిన పరిస్థితులను గుర్తు చేసుకున్నారు. నేటి తరం యువత ఇలా క్రీడలపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. టోర్నమెంట్ లో పాల్గొన్న ప్రతీ ఒక్క క్రీడాకారునికి అభినందనలు తెలియజేశారు. ఎమ్మెల్యే గడ్డం వినోద్ మాట్లాడుతూ రాష్ట్ర తరపున క్రీడలను ప్రోత్సహిస్తామని మంచి భవిష్యత్తుతో ముందుకు రావాలని పేర్కొన్నారు ఎమ్మెల్యే తండ్రి గడ్డం ( వెంకటస్వామి (కాకా) పేరు మీద జిల్లా స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తామని ప్రతి ఒక క్రీడాకారుకి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోయపల్లి సర్పంచ్ సుందిల్ల శంకరమ్మ, బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి, తాండూరు సీఐ దేవయ్య, ఎస్ఐ ప్రసాద్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థుల ప్రతిభ



పల్లె వెలుగు --ప్యాపిలి

ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి విజయ డంకా మోగించారు. కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలను సాధించి, ప్రభుత్వ విద్యా సంస్థల సత్తాను చాటిచెప్పారు. కళాశాలకు చెందిన గొడుగు రమ్య (సీనియర్) 1000 మార్కులకు 984 మార్కులు సాధించి నంద్యాల జిల్లాలోని అన్ని ప్రభుత్వ కళాశాలల్లోనే ప్రథమ స్థానం సాధించింది. గతంలో 2023 సంవత్సరంలో కె . మానస నెలకొల్పిన 976 మార్కుల రికార్డును రమ్య అధిగమించి, కళాశాల సరికొత్త రికార్డును సృష్టించింది. ద్వితీయ సంవత్సరంలో 83 మంది విద్యార్థులకు గాను 49 మంది ఉత్తీర్ణత సాధించి 59% ఫలితాలను నమోదు చేశారు. మొదటి సంవత్సరంలో 106 మందికి గాను 59 మంది ఉత్తీర్ణులై 51.6% ఫలితాలను సాధించారు.సీనియర్ విభాగం: రమ్య (984) సానియా (908) పూజిత (918) మైమూంతాజ్ (843), రావీణ గౌస్ (848) స్వాతి (835), దీ. శ్రీనివాసులు (838) వంశీ (733). జూనియర్ విభాగం: భారతి (461/470), ఎ. ఉమాదేవి (456) మమత (455) హర్షవర్ధన్ రంగా (454) అపర్ణ (444/455), స్వాతి (439), నందిని (32) జిక్రా తస్లీన్ (430) రేఖమ్మ (440/500) మహమ్మద్ షరీఫ్ (420/500). కళాశాల ఫలితాలు విడుదలైన తరుణంలో ప్యాపిలి ఎంపీడీఓ కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థులు సాధించిన గొప్ప ఫలితాలను చూసి ఆయన హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం మాట్లాడుతూ అతి సాధారణ విద్యార్థులుగా కళాశాలలో చేరి, క్రమశిక్షణతో చదివి నేడు అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను చూస్తుంటే గర్వంగా ఉందని పేర్కొన్నారు. ఈ విజయంలో పాలుపంచుకున్న అధ్యాపక బృందాన్ని ఆయన అభినందించారు.

# ఇంటర్ ఫలితాల్లోసత్తా చాటిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

కావ్య 978/1000 మార్కులు.







రుద్రవరం. పల్లె వెలుగు :

రుద్రవరం ఆదర్శ పాఠశాల విద్యార్థులు మరోసారి తమ ప్రతిభను చాటుతూ అద్భుతమైన ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు. బుధవారం విడుదలైన ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం మరియు రెండవ సంవత్సరం పరీక్ష ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాలలో ఇంటర్ రెండవ సంవత్సరం లో 73% ఉత్తీర్ణత శాతం ఇంటర్ మొదటి సంవత్సరం లో 50% ఉత్తీర్ణత శాతం సాధించడం విశేషం. ఇంటర్ రెండవ సంవత్సరంలో విభాగంలో కావ్య 978/1000 మార్కులతో మండలంలో మొదటి స్థానం

బై.పి.సి లో సంధ్య 956/1000 మార్కులతో రెండవ స్థానం

బై.పి.సీ లో సునీత 937/1000 మార్కులతో మూడవ స్థానం

సి. హి.సి లో భార్గవి 878/1000 నాలుగవ స్థానం సాధించి పాఠశాలకు గర్వకారణంగా నిలిచారు. ఈ విజయాలకు పాఠశాలలో నాణ్యమైన బోధన, క్రమశిక్షణ, ఉపాధ్యాయుల అంకితభావం, తల్లిదండ్రుల సహకారం ప్రధాన కారణమని ప్రిన్సిపాల్ శ్రీ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. విద్యార్థుల కృషి, పట్టుదల, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం ఈ ఫలితాలకు మూలస్థంభమని ఆయన పేర్కొన్నారు. వైస్ ప్రిన్సిపాల్ రజినీ ఉపాధ్యాయ బృందం మరియు సిబ్బంది అందరూ కలిసి విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులను, వారిని ప్రోత్సహించిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి విజయాలు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఇలాంటి విజయాలు పాఠశాల ప్రతిష్టను మరింత పెంచుతూ, ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

# దేవేంద్రప్ప కు ఘన సన్మానం





**ఆదోని (పల్లె వెలుగు):**

రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప కు టిడిపి అధిష్టానం పార్టీలో కీలకమైన రాష్ట్రస్థాయి పదవి కార్యనిర్వాహక కార్యదర్శి గా నియమించింది. బుధవారం వేడుకను పురస్కరించుకొని నెట్టేకల్ టిడిపి సీనియర్ నాయకులు మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో దేవేంద్రప్పకు ఘన సన్మానం నిర్వహించారు. ముందుగా మహేష్ యాదవ్ దేవేంద్రప్ప కు పూలమాలలు వేసి శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. సందర్భంగా దేవేంద్రప్ప మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన వారికి కచ్చితంగా గుర్తింపు ఉంటుందని, రాష్ట్రంలో ఉన్న ప్రతి టిడిపి కార్యకర్త సైనికులుగా కృషి చేస్తే అధిష్టానం గుర్తించి అందరికి పదులతోపాటు హోదాలను సైతం కల్పిస్తుందని తెలిపారు. తాను గత 40 సంవత్సరాల నుండి తెలుగుదేశం పార్టీకి అనేక సేవలు చేస్తున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తన సేవలను గుర్తించే రాష్ట్ర కురువ కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వడం మరియు పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించి అధిష్టానం టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శిగా ఎన్నుకున్నారని తెలిపారు. తనపై ఎంతో నమ్మకంతో ఈ పదవిని కట్టబెట్టిన చంద్రబాబు నాయుడుకు, నారా లోకేష్ కు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండగిరి టిడిపి నాయకులు పరమేష్, పెద్ద హరివనం టిడిపి నాయకులు షేకప్ప, మానప్ప, బీరప్ప, గర్జప్ప, అనిల్, గర్జప్ప తదితరులు పాల్గొన్నారు.

# ఆదోనిలో ఘనంగా 'పోషణ్ పఖ్వాడ' అవగాహన సదస్సు

**సదస్సుకు ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పార్థసారథి.**

**ఆదోని (పల్లె వెలుగు):**



ఈరోజు ఆదోని పట్టణంలోని ఐసీడీఎస్ కార్యాలయంలో బుధవారం ఉదయం 'పోషణ్ పఖ్వాడ' అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పి.వి. పార్థసారథి వాల్మీకి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సదస్సును ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు చిన్నారుల్లో పోషకాహార లోపాన్ని నివారించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాలను చేపడుతోందని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యం తల్లీబిడ్డలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని ఆయన పేర్కొన్నారు. అంగన్వాడీలు పోషకాహార విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో అంగన్‌వాడీ టీచర్లు, సూపర్ వైజర్లు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ అధికారి సత్యవతి,సీడీపీఓ ఢిల్లీశ్వరి, ఐసీడీఎస్ సూపర్ వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు మరియు సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు. చిన్నారుల పెరుగుదల, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఈ సందర్భంగా అవగాహన కల్పించారు.

# టీడీపీ జోనల్ కోఆర్డినేటర్‌గా బీటీ.నాయుడు గారు నియామకం

**ఆదోని (పల్లె వెలుగు):**



తెలుగుదేశం పార్టీ జోనల్ కోఆర్డినేటర్‌గా ఎమ్మెల్సీ బీటీ.నాయుడు నియమితులయ్యారు.ఈ మేరకు పార్టీ అధిష్టానం జాబితా జారీ చేసింది.తనపై నమ్మకంతో ఈ కీలక బాధ్యతలను అప్పగించినందుకు టీడీపీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ మరియు రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు బి టి నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా బీటీ.నాయుడు మాట్లాడుతూ, "పార్టీ అధిష్టానం నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటాను. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతాను. పార్టీ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నా బాధ్యతలను నిర్వహిస్తాను" అని పేర్కొన్నారు.పార్టీలో సీనియర్ నాయకుడిగా ఉన్న బీటీ.నాయుడు జోనల్ కోఆర్డినేటర్ బాధ్యతలు అప్పగించడంపై పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలియజేస్తున్నారు.

# రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలి: సీఎస్ ఆదేశాలు

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

రెవెన్యూ సమస్యల పరిష్కారానికి వేగం పెంచాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశించారు. బుధవారం సచివాలయంలోని సీఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుండి సిఎస్ జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సమావేశంలో 22ఏ తొలగింపులు, రీసర్వే, రెవెన్యూ రికార్డుల డిజిటలైజేషన్, 'ప్రాజెక్టు జలధార' వంటి కీలక అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ వీసీ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో రెవెన్యూ సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. 22ఏ సంబంధితంగా సుమారు 150 దరఖాస్తులు అందాయని, వాటిలో 111 కేసులకు పట్టాల పంపిణీకి సిద్ధం చేసినట్లు చెప్పారు. మిగిలిన 39 కేసులను అసైన్డ్ మరియు పోరంబోకు భూములుగా గుర్తించినట్లు వెల్లడించారు. ఇప్పటికే పట్టాలు పొందిన లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని, మిగిలిన దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిశీలించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. జలధారజలహారతి' కార్యక్రమం అమలులో భాగంగా జిల్లాలోని 25 మండలాల్లో 191 గ్రామాలలో ఉన్న 330 చెరువులను నింపేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. చెరువుల కాస్కేడ్ వ్యవస్థపై దృష్టి సారించడం ద్వారా గ్రామాల్లో నీటి నిల్వలు పెరిగి సస్యశ్యామలంగా మారే అవకాశముందని పేర్కొన్నారు. సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ప్రతి చెరువు ప్రారంభం,



ముగింపు వివరాలను పూర్తిగా అవగాహన చేసుకోవాలని సూచించారు. చెరువుల్లో పెరిగిన మొక్కలు, పొదలను ఉపాధి హామీ పథకం ద్వారా తొలగించాలని, ఇందుకు అవసరమైన అనుమతులు ఇప్పటికే మంజూరు చేస్తున్నామని తెలిపారు. అంతకుముందు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జి. సాయి ప్రసాద్ మాట్లాడుతూ, రెవెన్యూ అంశాలపై కూలంకషంగా దృష్టి సారించి, పెండింగ్ సమస్యలను దశలవారీగా పరిష్కరించాలని ఆదేశించారు. 'జలధారజలహారతి' కార్యక్రమానికి సంబంధించి బ్యాంక్ వారీగా నివేదికలు రూపొందించాలని సూచించారు. స్థానిక ప్రజలతో సంప్రదించి చెరువుల నీటి నింపుదల స్థితిని పూర్తిగా తెలుసుకోవాలని అన్నారు. అదేవిధంగా, రీడింగ్ చానెల్స్ పునరుద్ధరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వాగులు, వంకలను మేజర్ ఇరిగేషన్ కాలువలతో అనుసంధానం చేసే చర్యలు చేపట్టాలని సూచించారు.

# కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ నమోదు పై ప్రత్యేక శ్రద్ధ తీసుకోండి









**జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి.**

**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**

జిల్లాలో ప్రభుత్వ శాఖల పనితీరు మెరుగుదల, జిల్లా స్థాయిలో నిర్ణయించిన లక్ష్యాలను ఇకపై మండలాల వారీగా విభజించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో లక్ష్యాల సాధన, అభివృద్ధి కార్యక్రమాల వేగవంతమైన అమలుపై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ శాఖల కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్ , లక్ష్యాలను మండలాల వారీగా విభజించి అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రతి మండలానికి స్పష్టమైన లక్ష్యాలు కేటాయించడం ద్వారా పనితీరును మరింత పారదర్శకంగా ఉంటుందన్నారు. తమ శాఖల పురోగతి నివేదికలను ఏప్రిల్ 23వ తేదీలోగా సమర్పించాలన్నారు. పశుసంవర్ధక శాఖలో ఇప్పటికే 17 కీలక పారామీటర్లకు లక్ష్యాలు ఖరారు చేసినట్లు వెల్లడించారు. మినీ గోకులం షెడ్ల నిర్మాణ లక్ష్యాన్ని గత ఏడాది 600 నుంచి ఈసారి 1177కు పెంచడంపై పశుసంవర్ధక అధికారి కలెక్టర్ దృష్టికి తీసుకురాగా లక్ష్యాలను చేరుకోలేమని భావిస్తే సంబంధిత అధికారులు సమర్థన నివేదిక సమర్పించాలని కలెక్టర్ సూచించారు. పశుసంవర్ధక, మత్స్య, కాలేజీ విద్య, శక్తి, మౌలిక సదుపాయాలు, ఇంటర్మీడియట్ విద్య శాఖలు ఎ గ్రేడ్ లో, పాఠశాల విద్య, అటవీ శాఖలు ఎ+ గ్రేడ్ లో వున్నాయని కలెక్టర్ తెలిపారు. గృహ నిర్మాణ పనుల్లో నెలవారీ లక్ష్యాల స్థానంలో త్రైమాసిక లక్ష్యాలను అమలు చేయాలని నిర్ణయించారు. ఇల్లు పూర్తైన తర్వాతే మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని శాఖలు తమ నివేదికలను జిల్లా కలెక్టర్ ద్వారా హెచ్‌ఓడీలకు పంపాలని, సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా డిస్ట్రిక్ట్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ అన్ని అంశాలను సమన్వయం చేస్తూ క్షుణ్ణంగా పర్యవేక్షించాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 1 నుంచి ప్రారంభమైన నేపథ్యంలో అన్ని ప్రణాళికలు అదే దిశగా ఉండాలని స్పష్టం చేశారు. ప్రతి శాఖ లక్ష్య సాధనలో బాధ్యతాయుతంగా వ్యవహరించి, సమయపాలన పాటించాలని ఆదేశించారు. జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల అమలును వేగవంతం చేయడం, శాఖల మధ్య సమన్వయం పెంపొందించడం, లక్ష్య సాధనలో పారదర్శకత తీసుకురావడం లక్ష్యంగా పెట్టుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

# బీఆర్ఎస్ స్వాగత తోరణాల తొలగింపుపై నిరసన

**జైపూర్/మంచిర్యాల టౌన్, ఏప్రిల్ 15 :**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం మంచిర్యాల జిల్లా పర్యటనకు రాగా, ఇందారం బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులు భారీగా గులాబీజెండాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. సోమవారం వాటిని చెత్త ట్రాక్టర్‌లో తరలిస్తుండగా, బీఆర్ఎస్ నాయకులు అరికె సంతోశ్, మహమ్మద్ అమీరుద్దీన్, చిప్పకుర్తి శేఖర్, గండు సత్యనారాయణ అడ్డుకున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదివారం మంచిర్యాల జిల్లా పర్యటనకు రాగా, ఇందారం బస్టాండ్ వద్ద పార్టీ శ్రేణులు భారీగా గులాబీజెండాలతో స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. సోమవారం వాటిని చెత్త ట్రాక్టర్‌లో తరలిస్తుండగా, బీఆర్ఎస్ నాయకులు అరికె సంతోశ్, మహమ్మద్ అమీరుద్దీన్, చిప్పకుర్తి శేఖర్, గండు సత్యనారాయణ అడ్డుకున్నారు. తోరణాలు, జెండాలను ఎవరు తొలగించమన్నారని ప్రశ్నించగా, సర్పంచ్ ఆదేశాల మేరకే జెండాలు తొలగించామని పారిశుధ్య కార్మికులు తెలిపారు. ఈ విషయమై నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. జెండాలను తొలగించే హక్కు కాంగ్రెస్ నాయకులకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. గులాబీ జెండాలను చూస్తేనే కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాక సందర్భంగా మంచిర్యాల పట్టణంతో పాటు చుట్టు పక్క ప్రాంతాల్లో



రహదారులపై అలంకరించిన గులాబీ తోరణాలను మున్సిపల్ అధికారుల సూచనల మేరకు కార్మికులు హుటాహుటిన తొలగించారు. గులాబిమయమైన మంచిర్యాల నగరం కొత్త శోభను సంతరించుకోగా, మున్సిపల్ కార్మికులు చేయాల్సిన పనులను పక్కన పెట్టి ఇదేదో అత్యవసరంగా చేయాల్సిన పని అన్నట్లు వ్యవహరిరంచడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అధికారపార్టీ నాయకుల ఒత్తిడి మేరకే ఈ చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తున్నది. వేరే ఇతర పార్టీలకు చెందిన జెండాలను తొలగించని కార్మికులు గులాబీ తోరణాలను మాత్రమే తొలగించడం చర్చనీయాంశంగా మారింది.

# తెలంగాణపై నిప్పుల వాన - పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ

**- 43 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు.. రానున్న మూడు రోజులు గడ్డుకాలమే - నిజామాబాద్, ఖమ్మం సహా పలు ప్రాంతాల్లో వడగాలుల తీవ్రత - ఎండల ధాటికి అల్లాడుతున్న రాష్ట్రం.. జాగ్రత్తలు తప్పనిసరి**

**పల్లె వెలుగు దినపత్రిక**





తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు భగభగలాడుతున్నాయి. భానుడి భగభగలకు రాష్ట్రం నిప్పుల కొలిమిని తలపిస్తోంది. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు ఇప్పటికే 43 డిగ్రీల మార్కును దాటగా, రానున్న మూడు రోజుల్లో పరిస్థితి మరింత తీవ్రంగా ఉండబోతోందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్, మహబూబ్ నగర్, నిజామాబాద్, ఖమ్మం, మెదక్, మేడ్చల్ మల్కాజ్‌గిరి మరియు హైదరాబాద్ జిల్లాలకు వాతావరణ శాఖ 'ఆరెంజ్ అలర్ట్' జారీ చేసింది. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని అధికారులు సూచిస్తున్నారు. రానున్న మూడు రోజుల్లో రాష్ట్రంలో ఉష్ణోగ్రతలు క్రమంగా ఒకటి నుంచి రెండు డిగ్రీల మేర పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఆయా జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుంచి 44 డిగ్రీల మేర నమోదయ్యే అవకాశం ఉంది. ఎండ తీవ్రతతో పాటు వడగాలులు కూడా తోడవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మధ్యాహ్నం 11 గంటల నుంచే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మారుతున్నాయి. రాబోయే 72 గంటల పాటు రాష్ట్రంలో వడగాల్పుల ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. బుధవారం నిజామాబాద్, ఖమ్మం, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. అలాగే గురువారం ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నాగర్ కర్నూలు, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో వడగాలుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపింది. వడగాలులు వీచే అవకాశం ఉన్న జిల్లాలకు వాతావరణ శాఖ 'ఎల్లో అలర్ట్' జారీ చేసింది. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు మరియు గర్భిణులు ఎండల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.దృష్ట్యా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. ద్రవ పదార్ధాలు ఎక్కువగా తీసుకోవాలని, శరీరం డీహైడ్రేషన్‌కు గురికాకుండా చూసుకోవాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా కాటన్ దుస్తులు ధరించాలని, బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా టోపీ వంటివి ధరించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం కూడా ప్రధాన జంక్షన్ల వద్ద మంచినీటి చలివేంద్రాలను ఏర్పాటు చేయాలని స్థానిక సంస్థలను ఆదేశించింది. ఎండల తీవ్రతతో విద్యుత్ వినియోగం కూడా రికార్డు స్థాయిలో పెరుగుతోంది. వాతావరణంలో సంభవిస్తున్న ఈ మార్పుల వల్ల వ్యవసాయ పనులపై కూడా ప్రభావం పడుతోంది. ఎండలు ముదురుతుండటంతో పశువుల సంరక్షణ విషయంలో కూడా రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని పశుసంవర్ధక శాఖ సూచించింది. ఈ నెల చివరి నాటికి ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని, ఈ వేసవి కాలంలో ముందస్తు జాగ్రత్తలే ప్రాణరక్షణకు మార్గమని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ఎండల తీవ్రతపై వాతావరణ శాఖ ఎప్పటికప్పుడు బులెటిన్లను విడుదల చేస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తోంది.

# ఆదర్శ పాఠశాల కళాశాలలోని విద్యార్థుల ప్రతిభ





**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15**

ఎమ్మిగనూరు మండలంలో కడివెల్ల గ్రామంలో మోడల్ స్కూల్ కాలేజ్ విద్యార్థులు చదువుతున్నటువంటి ఈరోజు విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాలలో తమ విద్యార్థులు సత్తా చాటారని ప్రిన్సిపల్ ఉషారాణి తెలిపారు కాలేజీ ఫస్ట్ జె సమీల 969/1000 మార్కులతో ప్రథమ స్థానంలో సీనియర్ బై పీ సీ గ్రూపు నందు నిలిచారు అలాగే సీనియర్ ఎంపీసీ గ్రూపు నందు ఇర్ఫాన్ 950/1000 మార్కులు సాధించారు,అలాగే సీనియర్ సి ఈ సి గ్రూపు నందు ఎ హుస్సేన్ బి 819/1000 మార్కులు సాధించారు ప్రథమ సంవత్సరం ఫలితాలలో పీజ నుండి ఖ. పల్లవి ,డి .తులసి 413/470 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు, నుండి వీ ఉమాదేవి 397/455 అలాగే నుండి నడువలయ్య 395/500 మంచి మార్కులు సాధించారు ప్రభుత్వ కాలేజీల్లో చేర్పించాలని ప్రిన్సిపాల్ తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన గడివేముల ఆదర్శ పాఠశాల

**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక**



నంద్యాల జిల్లా గడివేముల మండలం ఆదర్శ పాఠశాలలో ఇంటర్మీడియట్ ఫలితాలలో విద్యార్థులు రెండవ సంవత్సరం ఇంటర్ సంవత్సర చదువుతున్న బైపిసి విద్యార్థులు1, 970/1000, ఎస్ .ఆశ బి,2 కె అక్షయ 949/1000,3, పి. ఫర్జానా 943/1000, ఇంటర్ బైపిసిలో. సీనియర్ ఎంపీసీ విభాగంలో 964/1000, జి శ్రీ సంధ్య, 951/1000, వి .తేజస్విని,927/1000, ఎం శ్వేత, ఇంటర్ బైపీసీ మొదటి సంవత్సరం418/440, ఎస్ .సలీమా,405/440, కె. యశస్విని, 404/440, ఎస్. పసీన్, మొదటి సంవత్సరము ఎంపీసీ 435/470, ఎం ధనలక్ష్మి,426/470, జి సురేంద్ర,406/470, దూదేకుల జమాల్ బాషా, ఇంటర్ సెకండ్ ఇయర్ విద్యార్థులు 87 మంది గాను 64 మంది విద్యార్థులు విజయం సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 97 విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 74 ఉత్తీర్ణత సాధించారని గడివేముల మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మేడం శైలజ గారు తెలిపారు, ఈ విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయ ఉపాధ్యాయ ఉపాధ్యాయనీయుల బృందం ఎంతో కృషి చేసి ఈ విజయం సాధించినందుకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞత తెలియజేశారు.

# ఉపాధి కూలీల ఆరోగ్యంపై కలెక్టర్ ఆరా

**మహానంది, పల్లె వెలుగు**



మహానంది మండలం తిమ్మా పురం గ్రామానికి చెందిన ఓ ఉపాధి కార్మికురాలికి వడదెబ్బ తగిలింది. బుధవారం ఉదయం ఉపాధి పనుల నిమిత్తం అందరితోపాటు పనుల్లోకి వెళ్లారు. అక్కడ పనులు చేస్తుండగా, కళ్లు తిరుగుతుంటే తోటి మహిళా కూలీలు ఆమెను ద్విచక్రవాహనంపై ఆసుపత్రికి పంపించి వైద్యసేవలు అందజేయించారు. ఇదే క్రమంలో కలెక్టర్ రాజకుమారి తిమ్మాపురం నుంచి జమాలయ్య దర్గా దారిలో వెళ్తుండగా ఉపాధికూలీలు ఆమెకు ఎదురయ్యారు. వారి ఆరోగ్యంపై కలెక్టర్ ఆరా తీశారు. ఆసుపత్రిలో తాను చెప్పానని ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఇప్పించుకొని వెళ్లాలని చెప్పారు. వేసవికాలం కావడంతో ఉపాధి పనుల్లో మరిన్ని జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.

# తెలుగుదేశం పార్టీ నూతన కమిటీల నియామకంపై హర్షం

**నేతలకు శుభాకాంక్షలు తెలిపిన ఏపీ సీడ్స్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి**



**పల్లె వెలుగు -ప్యాపిలి**

తెలుగుదేశం పార్టీ నూతనంగా ప్రకటించిన పొలిట్ బ్యూరో సభ్యులకు, జాతీయ మరియు రాష్ట్ర కమిటీ సభ్యులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.(పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్న పలువురు కీలక నేతలకు పదవులు దక్కడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా: టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమితులైన రాష్ట్ర మంత్రి శ్రీ నారా లోకేష్ కు, పొలిట్ బ్యూరో సభ్యునిగా ఎంపికైన రాష్ట్ర మంత్రి శ్రీ బి.సి. జనార్ధన్ రెడ్డి కి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా నియమితులైన శ్రీ పల్లా శ్రీనివాసరావు కు, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన నంద్యాల ఎంపీ శ్రీమతి బైరెడ్డి శబరమ్మ కు ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. "పార్టీ పట్ల నిబద్ధత, అంకితభావం కలిగిన నాయకత్వాన్ని గుర్తించి, నూతన కమిటీల కూర్పులో సామాజిక సమతూకాన్ని పాటిస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం అత్యంత హర్షణీయమన్నారు. అనుభవజ్ఞులకు, యువతకు సమాన ప్రాధాన్యతనిస్తూ రూపొందించిన ఈ కమిటీలతో పార్టీ మరింత ఉత్సాహంగా ముందుకు సాగుతుందని, ప్రజా సమస్యల పరిష్కారంలో ఈ నూతన నాయకత్వం కీలక పాత్ర పోషిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. నియామకమైన సభ్యులందరికీ తన తరపున, కార్పొరేషన్ తరపున శు భాకాంక్షలు తెలియజేశారు.

# నందీశ్వరునికి ప్రదోషకాల పూజలు




**మహానంది, పల్లె వెలుగు**

మహానంది పుణ్యక్షేత్రంలో వెలసిన నందీశ్వరునికి వేద పండితులు ప్రదోషకాలంలో విశేష అభిషేకాలు, అర్చనల పూజలను వేదోక్తంగా చేశారు. బుధవారం చైత్ర బహుళ త్రయోదశి నంది ప్రదోషం సందర్భంగా దేవస్థానం అధికారుల పర్యవేక్షణలో విశేషాభిషేకాలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే గణపతిపూజ, ఆరాధన, ద్రవ్య పూజ పీఠార్చన,గంధం, పలురకాల చూర్ణాలతో అభిషేకించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

# పోరుమామిళ్ళ మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ - నారిశెట్టి సుప్రజ




**పోరుమామిళ్ల ఏప్రిల్ 15 ( పల్లె వెలుగు)**

:రైతు శ్రేయస్సు కోసం పనిచేస్తున్న శ్రీ నరేంద్ర మోడీ , ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ,రైతులకు అన్ని రంగాల్లో వెన్నుదన్నుగా ఉందన్నారు .మహిళా రిజర్వేషన్ బిల్ నారిశక్తి కోసం కృషి చేస్తున్న నరేంద్ర మోడీ గారికి మహిళల తరుపున ధన్యవాదాలు తెలిపారు . వేసవి కాలంలో పెరుగుతున్న నీటి ఎద్దడిపై తాగు నీటి సమస్యలు తలెత్తకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమస్యలపై వెంటనే స్పందించాలని సూచించారు. రైతాంగానికి నీరు జీవనాడి అని పేర్కొంటూ, ప్రతి చుక్క నీటిని సంరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజలు, అధికారులు కలిసి పనిచేస్తేనే నీటి సమస్యలను అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తాసీన్ , ఉపాధ్యక్షులు సి బాషా ,రాజశేఖర్ చెన్ను , తాసిల్దార్ ఉదయ్ భాస్కర్ రాజు , ఎంపీడీవో ఉపేంద్ర రెడ్డి ఎంపీటీసీలు అన్ని శాఖల ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.

# కృష్ణ శారద జూనియర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థుల ప్రభంజనం




**పోరుమామిళ్ల, ఏప్రిల్ 15 (పల్లె వెలుగు)**

పోరుమామిళ్ల పట్టణంలోని కృష్ణశారద జూనియర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు ఈరోజు విడుదలైన ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శనను కనబరిచి జిల్లాలోని మంచి ఫలితాలను సాధించారు .వీరిలో 500 మార్కులకు గాను షేక్ రజియా 440 మార్కులు మరియు అన్నపురెడ్డి ప్రవీణ్ 437 మార్కులు మరియు ఝాన్సీ రాణి 432 మార్కులు మరియు జాల మేఘన 427 మార్కులను సాధించారు అని మరియు 82% విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని కళాశాల ప్రిన్సిపల్ జయప్రద తెలియజేశారు.

# మహిళా రిజర్వేషన్‌కు మద్దతు.. పునర్విభజనపై ససేమిరా: కేసీఆర్ స్పష్టీకరణ

**- ఎర్రవెల్లి నివాసంలో కేటీఆర్, హరీశ్ రావులతో కేసీఆర్ కీలక భేటీ - దక్షిణాది రాష్ట్రాల ప్రయోజనాల విషయంలో రాజీపడే ప్రసక్తి లేదు - ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ వేడుకల నిర్వహణపై దిశానిర్దేశం**

**హైదరాబాద్, ఏప్రిల్ 15**



భారత ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న మహిళా రిజర్వేషన్ మరియు నియోజకవర్గాల పునర్విభజన బిల్లులపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తన వైఖరిని స్పష్టం చేశారు. బుధవారం ఎర్రవెల్లిలోని తన నివాసంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావులతో ఆయన సుదీర్ఘంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా దేశ, రాష్ట్ర రాజకీయ పరిణామాలతో పాటు పార్లమెంటులో ప్రవేశపెట్టబోయే బిల్లులపై క్షుణ్ణంగా చర్చించారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు తమ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలుపుతూనే, నియోజకవర్గాల పునర్విభజన విషయంలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరిగితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించాలనేది బీఆర్ఎస్ పార్టీ సుదీర్ఘ కాలపు డిమాండ్ అని కేసీఆర్ గుర్తు చేశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్న సమయంలోనే అసెంబ్లీలో దీనిపై ఏకగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి పంపామని ఆయన వివరించారు. ఈ బిల్లుకు తమ పార్టీ ఎంపీలు బేషరతుగా మద్దతు తెలుపుతారని ప్రకటించారు. మహిళా సాధికారత దిశగా ఇది ఒక గొప్ప అడుగు అని అభివర్ణించిన ఆయన, సామాజిక న్యాయం పాటించే ఏ బిల్లుకైనా బీఆర్ఎస్ ఎప్పుడూ ముందుంటుందని స్పష్టం చేశారు. అయితే, నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) బిల్లుపై కేసీఆర్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జనాభా ప్రాతిపదికన సీట్ల కేటాయింపు జరిగితే, జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాలు తీవ్రంగా నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకూడదని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరగాల్సిన చోట, జనాభా లెక్కల పేరుతో అన్యాయం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి క్లాజును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజనపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ నేతలకు సూచించారు. అప్పటి వరకు తొందరపాటు వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు, నాయకులతో ఈ విషయంలో సమన్వయం చేసుకుని ఉమ్మడి పోరాటం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చేలా, దక్షిణాదిని వెనుకబాటుకు గురిచేసేలా ఏ నిర్ణయం ఉన్నా పార్లమెంటులో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై కూడా కేసీఆర్ ఈ భేటీలో దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులను కోరారు. అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకూడదని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరగాల్సిన చోట, జనాభా లెక్కల పేరుతో అన్యాయం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి క్లాజును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజనపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ నేతలకు సూచించారు. అప్పటి వరకు తొందరపాటు వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు, నాయకులతో ఈ విషయంలో సమన్వయం చేసుకుని ఉమ్మడి పోరాటం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చేలా, దక్షిణాదిని వెనుకబాటుకు గురిచేసేలా ఏ నిర్ణయం ఉన్నా పార్లమెంటులో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై కూడా కేసీఆర్ ఈ భేటీలో దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులను కోరారు. అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకూడదని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరగాల్సిన చోట, జనాభా లెక్కల పేరుతో అన్యాయం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి క్లాజును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజనపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ నేతలకు సూచించారు. అప్పటి వరకు తొందరపాటు వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు, నాయకులతో ఈ విషయంలో సమన్వయం చేసుకుని ఉమ్మడి పోరాటం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చేలా, దక్షిణాదిని వెనుకబాటుకు గురిచేసేలా ఏ నిర్ణయం ఉన్నా పార్లమెంటులో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై కూడా కేసీఆర్ ఈ భేటీలో దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులను కోరారు. అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. నష్టపోతాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుతం లోక్ సభలో దక్షిణాది రాష్ట్రాలకు ఉన్న 24 శాతం ప్రాతినిధ్యం ఏమాత్రం తగ్గకూడదని డిమాండ్ చేశారు. అభివృద్ధిలో దూసుకుపోతున్న తెలంగాణ వంటి రాష్ట్రాలకు సీట్లు పెరగాల్సిన చోట, జనాభా లెక్కల పేరుతో అన్యాయం చేయడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన అభిప్రాయపడ్డారు. బిల్లులోని ప్రతి క్లాజును క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే నియోజకవర్గాల పునర్విభజనపై పార్టీ తుది నిర్ణయం తీసుకుంటుందని కేసీఆర్ నేతలకు సూచించారు. అప్పటి వరకు తొందరపాటు వ్యాఖ్యలు చేయవద్దని కోరారు. దక్షిణాది రాష్ట్రాల ఎంపీలు, నాయకులతో ఈ విషయంలో సమన్వయం చేసుకుని ఉమ్మడి పోరాటం చేసే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఉత్తరాది రాష్ట్రాలకు లాభం చేకూర్చేలా, దక్షిణాదిని వెనుకబాటుకు గురిచేసేలా ఏ నిర్ణయం ఉన్నా పార్లమెంటులో అడ్డుకుంటామని ఆయన స్పష్టం చేశారు. పార్టీ భవిష్యత్ కార్యక్రమాలపై కూడా కేసీఆర్ ఈ భేటీలో దిశానిర్దేశం చేశారు. ఈ నెల 20న జగిత్యాలలో నిర్వహించనున్న భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని కేటీఆర్, హరీశ్ రావులను కోరారు. అలాగే ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. మండుతున్న ఎండల దృష్ట్యా సభలకు వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని, గ్రామ స్థాయి నుండి పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. ఈ భేటీతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది.

# చేనేత కార్మికులతో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ భేటీ

**చేనేత రంగానికి ఎన్డీఏ ప్రభుత్వం పెద్దపీట**
**జమ్దానీ కళాకారుల నైపుణ్యాన్ని అభినందించిన మంత్రి**
**ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు**

**కల్నా (పశ్చిమ బెంగాల్), ఏప్రిల్ 15**



పశ్చిమ బెంగాల్ పర్యటనలో భాగంగా కేంద్ర ఆర్థిక, కార్పొరేట్ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ బుధవారం కల్నాలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక చేనేత కార్మికులతో ముఖాముఖి నిర్వహించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భారతీయ సంస్కృతిలో అంతర్భాగమైన చేనేత రంగాన్ని బలోపేతం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆమె స్పష్టం చేశారు. కళాకారులు తమ అద్భుతమైన నైపుణ్యంతో దేశ కీర్తిని అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళ్తున్నారని ఆమె కొనియాడారు. చేనేత రంగం అభివృద్ధి కోసం ఎన్డీఏ ప్రభుత్వం చేపడుతున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు మౌలిక సదుపాయాల కల్పన గురించి మంత్రి కార్మికులకు వివరించారు. ముఖ్యంగా ముద్ర యోజన వంటి పథకాల ద్వారా సులభంగా రుణాలు పొందే అవకాశం ఉందని, వీటిని సద్వినియోగం చేసుకుని తమ వ్యాపారాలను విస్తరించుకోవాలని కోరారు. నేతన్నలకు నూలు సరఫరా, మార్కెటింగ్ సదుపాయాలు మరియు ఆధునిక పరిజ్ఞానం అందించడంలో ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుందని ఆమె భరోసా ఇచ్చారు. పశ్చిమ బెంగాల్‌లోని కల్నా ప్రాంతం ప్రపంచ ప్రసిద్ధి గాంచిన 'జమ్దానీ' కళకు పుట్టినిల్లు. ఇక్కడి చేనేత కార్మికులు అత్యంత సంక్లిష్టమైన డిజైన్లు మరియు సున్నితమైన పనితనంతో జమ్దానీ వస్త్రాలను రూపొందించడంలో దిట్టలు. ఈ కళా నైపుణ్యాన్ని స్వయంగా వీక్షించిన మంత్రి, కళాకారుల సృజనాత్మకతను చూసి ముగ్ధురాలయ్యారు. వారసత్వంగా వస్తున్న ఈ కళను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. జమ్దానీ నేత శైలిని యునెస్కో ఇప్పటికే 'మానవజాతి అస్పృశ్య సాంస్కృతిక వారసత్వం' గా గుర్తించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఇటువంటి కళలకు ప్రపంచ మార్కెట్‌లో గొప్ప డిమాండ్ ఉందని, దీనిని చేనేత కార్మికులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాకారుల ఆదాయం పెరిగేలా ఈ ఉత్పత్తులను ఇ-కామర్స్ వేదికల ద్వారా అనుసంధానించేందుకు అత్యంత సంక్లిష్టమైన డిజైన్లు మరియు సున్నితమైన పనితనంతో జమ్దానీ వస్త్రాలను రూపొందించడంలో దిట్టలు. ఈ కళా నైపుణ్యాన్ని స్వయంగా వీక్షించిన మంత్రి, కళాకారుల సృజనాత్మకతను చూసి ముగ్ధురాలయ్యారు. వారసత్వంగా వస్తున్న ఈ కళను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఆమె పేర్కొన్నారు. జమ్దానీ నేత శైలిని యునెస్కో ఇప్పటికే 'మానవజాతి అస్పృశ్య సాంస్కృతిక వారసత్వం' గా గుర్తించిన విషయాన్ని మంత్రి ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతర్జాతీయ గుర్తింపు పొందిన ఇటువంటి కళలకు ప్రపంచ మార్కెట్‌లో గొప్ప డిమాండ్ ఉందని, దీనిని చేనేత కార్మికులు అందిపుచ్చుకోవాలని సూచించారు. కళాకారుల ఆదాయం పెరిగేలా ఈ ఉత్పత్తులను ఇ-కామర్స్ వేదికల ద్వారా అనుసంధానించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వెల్లడించారు. ఈ పర్యటనలో స్థానిక చేనేత సంఘాల ప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. మంత్రి తమ ప్రాంతానికి వచ్చి నేరుగా తమతో మాట్లాడటం పట్ల కల్నా చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం వల్ల తమ జీవితాల్లో మార్పు వస్తుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చేనేత రంగం మరిన్ని విజయాలు సాధిస్తుందని, దేశీయ వస్త్రాలకు పూర్వవైభవం లభిస్తుందని మంత్రి తన ప్రసంగాన్ని ముగించారు.

# దేవుని బంగారం భద్రమేనా -ఆలయాల్లో ఆభరణాల లెక్కలపై అనుమానాలు

**చిక్కడపల్లి , ఏప్రిల్ 15 పల్లె వెలుగు :**

రాష్ట్రంలోని దేవాలయాల్లో దేవుడి సొత్తు భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. దేవతల ఆభరణాల లెక్కలు, భద్రపరిచే విషయంలో కొందరు ఈవోలు, అర్చకులపై ఆరోపణలు వెల్లువెత్తడమే ఇందుకు బలాన్ని చేకూర్చుతున్నది. వేంకటేశ్వరస్వామి ఆలయంలో దాతలు ఇచ్చిన బంగారు, వెండి ఆభరణాలపై సరైన జవాబుదారీతనం లేకపోవడంపై దేవాదాయశాఖ కమిషనర్ హనుమంతరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండు రోజుల క్రితం జరిపిన తనిఖీల్లో స్వామివారికి ఓ భక్తుడు సమర్పించిన 2.3 కిలోల వెండి కిరీటానికి సంబంధించి రసీదు ఇవ్వలేదని గుర్తించారు. ఆ కిరీటాన్ని మార్పు చేసేందుకు కంసాలికి ఇచ్చి 4ఏండ్లు గడిచినా తిరిగి తీసుకురాకపోవడం, ఆ సమయంలో ప్రస్తుత ఈవో రామాంజనేయులు ఇదే ఆలయంలో పనిచేస్తున్నట్టు గుర్తించిన కమిషనర్ ఆయనను అక్కడికక్కడే సస్పెండ్ చేశారు. ఈ ఘటనపై వినోద్‌రెడ్డిని విచారణాధికారిగా నియమించి నివేదిక ఇవ్వాలని కోరారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో ఓ భక్తురాలు ఇచ్చిన రూ.16లక్షల విలువైన బంగారు ఆభరణం కనిపించడం లేదని అర్చకుడిపై ఫిర్యాదు చేశారు. అమ్మవారికి ఉన్న ఆభరణం వంటిదే మరొకటి చేయించాలని కోరిన నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న ఆభరణమే చూపించడం, డబ్బులు సొంతానికి వాడుకున్నారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ ఆభరణానికి సంబంధించి రసీదు ఇవ్వకపోవడంపై సదరు భక్తురాలు దేవాదాయ శాఖ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదు. మడికొండలోని ఓ ప్రముఖ శివాలయంలో శివలింగానికి సంబంధించి పానవట్టానికి సుమారు 25కిలోల వెండి సేకరించారు. అందులో కొంత వినియోగించి మిగతాది తమ సొంతానికి వాడుకున్నారంటూ గతంలో పనిచేసిన ఈవో, అర్చకుడిపై ఫిర్యాదులు వచ్చాయి. ఈ విషయంలో దేవాదాయశాఖకు చెందిన ఓ ప్రముఖ వ్యక్తితో రాయబారం నడిపి



ఉన్నతాధికారులతో చర్యలు లేకుండా మేనేజ్ చేసుకున్నారని భక్తులు చెప్పుకొంటున్నారు. హైదరాబాద్ సిటీబ్యూరో, ఏప్రిల్ 14(నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలోని దేవాలయాల్లో దేవుడి సొత్తు భద్రతపై ఆందోళన వ్యక్తమవుతున్నది. దేవతల ఆభరణాల లెక్కలు, భద్రపరిచే విషయంలో కొందరు ఈవోలు, అర్చకులపై ఆరోపణలు వెల్లువెత్తడమే ఇందుకు బలాన్ని చేకూర్చుతున్నది. కానుకల రూపంలో తాము సమర్పించిన సొత్తు దేవునికే దక్కిందా? లేక లాకర్‌లో ఉన్నట్టు చూపి ఇతర వ్యక్తుల చేతుల్లోకి వెళ్లిందా అని భక్తుల్లో తీవ్ర అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భక్తుల నుంచి వస్తున్న బంగారు, వెండి ఆభరణాలకు జవాబుదారీగా ఉండాల్సి ఉద్యోగులే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. నిరుడు వరంగల్ భద్రకాళీ ఆలయంలో అమ్మవారికి ఓ భక్తుడు 13 గ్రాముల బంగారు గొలుసు చేయించి ఇచ్చాడు. నిబంధనల ప్రకారం గొలుసును తూకం వేసి, దేవస్థానంలోని ఆభరణాల పుస్తకంలో నమోదు చేసి సదరు దాతకు రసీదు ఇవ్వాలి. కానీ ఆలయంలో భద్రంగా ఉండాల్సిన బంగారం, ఓ ప్రైవేట్ వ్యక్తి తన ఇంట్లో పెట్టుకున్నట్టు తెలియడంతో ఆలయ ఈవో స్వాధీనం చేసుకున్నారు. గతంలో సికింద్రాబాద్ గణపతి ఆలయంలో భక్తులు సమర్పించిన బంగారు ఆభరణాలకు రసీదు ఇవ్వలేదు. ఉజ్జయినీ మహంకాళీ సహా ఇతర ఆలయాల్లోనూ ఈవోలపై కేసులు నమోదయ్యాయి. ఇలా చాలాచోట్ల జరిగిన సందర్భాలున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా పలు ఆలయాల్లో అర్చకులు భక్తుల నుంచి అనధికారికంగా నగదు తీసుకోవడం, దేవుడికి నగలు, ఇతర వస్తువుల పేరుతో వసూలు చేసిన సొమ్ము స్వాహా చేస్తున్నారని దేవాదాయశాఖ ఉన్నతాధికారుల పరిశీలనలో వెలుగుచూసింది. ముఖ్యంగా వారాంతంలో రద్దీగా ఉండే ఆలయాల్లో ఈవోలు, అర్చకులు ఒక్కటై ఆభరణాలకు రసీదు ఇవ్వడం లేదని కూడా గుర్తించారు. ఆలయాలకు ఆర్థిక పరిపుష్టి! రాష్ట్రంలోని ఆలయాల్లో ఉన్న బంగారం, వెండి విలువ రూ.వందల కోట్లుగా పెరుగుతున్నది. బ్యాంకుల్లోనూ బాండ్ల రూపంలో దాచిన బంగారంతో ఆలయాలకు ఆదాయం కూడా వస్తున్నది. బంగారానికి వెండి తోడై.. దేవస్థానాలకు ఆర్థిక పరిపుష్టినిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ఆలయాల్లో కలిపి 560 కిలోల బంగారం, సుమారు 30వేల కిలోల వెండి ఉన్నట్టు దేవాదాయశాఖ గుర్తించింది. వీటి విలువ రూ.2వేల కోట్లపై మాటేనని అధికారులు చెబుతున్నారు. కిరీటాలు, ఉంగరాలు, కంఠాభరణాల వంటివి కొందరు సమర్పిస్తుంటే మరికొందరు భక్తులు బంగారు బిస్కెట్లు, నాణేలు, ముక్కలను హుండీలో వేస్తున్నారు. మరికొందరు వారసత్వంగా వచ్చిన ఆభరణాలను దేవుడికి అర్పిస్తున్నారు. బంగారం, వెండి ధరలు పరుగులు పెడుతుండటంతో ఆలయాల సంపద విలువ కూడా వృద్ధి చెందుతున్నది. పాటించాల్సిన నిబంధనలు ఇవీ దేవాదాయ ధర్మాదాయశాఖ పరిధిలోని ఆలయాల్లో బంగారు, వెండి ఆభరణాలు, ఇతర వస్తువుల నమోదు తప్పనిసరి. ఆలయం పేరుతో రసీదు పుస్తకాలు ముద్రించి ప్రతి కానుకకూ రసీదు ఇవ్వాలి. ధర్మకాంట ఆధారంగా తూకం లెక్కలు రాసి ఇవ్వాలి. వెంటనే వివరాలు ఇన్వెంటర్ రిజిస్టర్‌లో నమోదు చేయాలి. పది గ్రాములు దాటిన బంగారం, వెండి ఆభరణం, ఇతర వస్తువులకు రసీదులు ఇవ్వాలి. చిన్న చిన్న వస్తువులైతే హుండీలో వేయాలి. అన్ని ఆలయాల్లో ప్రతి ఆరు నెలలకోసారి దేవాదాయశాఖ పక్షాన ఆభరణాల తనిఖీ అధికారి తనిఖీ చేసి ఇన్వెంటరీ బుక్‌ను పరిశీలించాలి. దేవుళ్ల అలంకరణ కోసం పూజారులకు భక్తులు ఇచ్చే వస్తువుల వివరాలు ఆలయ అధికారిక పుస్తకంలో నమోదు చేయాలి.

# ఆధ్యాత్మిక జ్యోతి ప్రబలించిన గ్రామదేవతల దేవర -బుట్టా రేణుక దంపతుల దర్శనం









**ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఏప్రిల్ 15**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని సోగనూరు గ్రామం నేడు భూమిపై దిగివచ్చిన దివ్యక్షేత్రంలా ఆధ్యాత్మిక ప్రకాశంతో వెలిగిపోయింది. శ్రీ శ్రీ శ్రీ సుంకులమ్మ అవ్వ, శ్రీ శ్రీ శ్రీ మారెమ్మ గ్రామదేవతల దేవర మహోత్సవం సందర్భంగా ఆ గ్రామం అంతా భక్తి రసమయంగా మారి, ప్రతి హృదయం అమ్మవారి సన్నిధిలో లీనమైపోయింది. సోగనూరు గ్రామ ఎంపీటీసీ మధుసూదన్ రెడ్డి ఆహ్వానం మేరకు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త, మాజీ ఎంపీ బుట్టా రేణుక ఆమె భర్త బుట్టా ఫౌండేషన్ అధినేత శ్రీ బుట్టా శివ నీలకంఠ గ్రామానికి విచ్చేశారు. వారి రాకతో గ్రామంలో భక్తి ఉత్సాహం మరింత ఉద్ధృతమైంది. దర్శనానికి సాగిన మార్గమంతా గ్రామస్తులు, మహిళలు, చిన్నారులు భక్తి భావంతో గుమిగూడి పూలవర్షం కురిపిస్తూ, హారతులు సమర్పిస్తూ "అమ్మవారి కృప కలగాలని" ప్రార్థిస్తూ ఘన స్వాగతం పలికారు. ఆ దృశ్యం భక్తి, ప్రేమ, ఆత్మీయతల సమ్మేళనంగా ప్రతి ఒక్కరి హృదయాన్ని హత్తుకుంది. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోకి అడుగుపెట్టిన క్షణం నుంచే ఆ పరిసరాలు మరింత పవిత్రంగా మారాయి. గంటల ఘంటారావాలు, అర్చకుల వేదమంత్రోచ్చారణలు, ధూపదీప నైవేద్యాల సువాసనలు కలసి ఆ ప్రదేశాన్ని పరమ పుణ్యక్షేత్రంగా మలిచాయి. అలంకార శోభతో వెలుగొందుతున్న సుంకులమ్మ, మారెమ్మ అమ్మవారి సన్నిధిలో బుట్టా రేణుక దంపతులు వినయపూర్వకంగా నమస్కరించి, శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధుసూదన్ రెడ్డి నివాసంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న బుట్టా రేణుక గ్రామ ప్రజలతో హృదయపూర్వకంగా మమేకమై వారి అభ్యర్థనలు ఆలకించారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు మండల యువజన విభాగ అధ్యక్షులు బనవాసి బసిరెడ్డి, రవీంద్రనాథ్ రెడ్డి, హరికృష్ణ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, ప్రతాప్ గౌడ్, ఉమాకాంత్ రెడ్డి, ఎర్రన్న, శీను తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీగా పాల్గొన్నారు.

# మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం

**మాచారెడ్డి , ఏప్రిల్ 15 : పల్లె వెలుగు**



మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి మళ్లీ సంచరిస్తున్నది. రేంజ్ పరిధిలోని ఎల్లంపేట్ ఫారెస్ట్ బీట్ పరిధిలో రెండు రోజుల క్రితం పెద్దపులి సంచిరించినట్లు అధికారులు దాని పాదముద్రలను గుర్తించారు. దీంతో అటవీశాఖ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలను అటవీశాఖ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు. మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి సంచారం పాదముద్రలను గుర్తించిన అధికారులు భయాందోళనల్లో ప్రజలు, రైతులు. మాచారెడ్డి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో పెద్దపులి మళ్లీ సంచరిస్తున్నది. రేంజ్ పరిధిలోని ఎల్లంపేట్ ఫారెస్ట్ బీట్ పరిధిలో రెండు రోజుల క్రితం పెద్దపులి సంచిరించినట్లు అధికారులు దాని పాదముద్రలను గుర్తించారు. దీంతో అటవీశాఖ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల ప్రజలను అటవీశాఖ అధికారులు అప్రమత్తం చేస్తున్నారు.

## వైఎస్ఆర్ సీపీ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా: సద్దల చంద్రశేఖర్ రెడ్డి

**పాణ్యం, ఏప్రిల్ 15 పల్లె వెలుగు :**



నంద్యాల జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా సద్దల చంద్రశేఖర్ రెడ్డి నీ నియమించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ పదవి నాకు దక్కడం అదృష్టంగా భావిస్తూ పదవి నాకు ఇచ్చినటువంటి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరియు జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఈ పదవిని అలంకరణ ప్రాయంగా కాకుండా నా వంతుగా పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని వారు తెలియజేయడమైనది.

## ఐదు రూపాయలకే భోజనం





**కోసిగి, ఏప్రిల్ - 15 (పల్లెవెలుగు):**

మండల కేంద్రంలో నిర్వహించిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ మరియు మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి, వారి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ ఎన్.రామకృష్ణ రెడ్డి, జనసేన ఇన్చార్జి లక్ష్మన్న, బిజెపి ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి పాల్గొని అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం పేద ప్రజలకు 5కే భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మాట్లాడుతూ ఏపీలో గ్రామాలకు చేరుతున్న అన్న క్యాంటీన్లు మాన్య శ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి 62 కొత్త అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. మొత్తం క్యాంటీన్లు: 269 కేవలం 5కే భోజనం కు ఇప్పటికే 8.80 కోట్ల మందికి లాభం ఇప్పటివరకు పట్టణాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సేవలు ఇప్పుడు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నాయని తెలిపారు. పేదల ఆకలి తీర్చే అద్భుత పథకం రోజుకు లక్షల మందికి భోజనం అందించే మహత్తర కార్యక్రమం, ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 5/- కే భోజనం అందించే అన్న క్యాంటీన్



మంత్రాలయం నియోజకవర్గం కోసిగి లో టీడీపీ ఇన్చార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారి సేవ మరో మైలురాయి. ఈరోజు మంత్రాలయం నియోజకవర్గం కోసిగి టౌన్‌లో నిర్వహించిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా జిల్లా అధ్యక్షురాలు గుడిసె కృష్ణమ్మ గారు మరియు మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి శ్రీ ఎన్.రాఘవేంద్ర రెడ్డి గారు, వారి సోదరులు మంత్రాలయం సొసైటీ చైర్మన్ శ్రీ ఎన్.రామకృష్ణ రెడ్డి గారు, జనసేన ఇన్చార్జి లక్ష్మన్న గారు బిజెపి ఇన్చార్జి విష్ణువర్ధన్ రెడ్డి గారు పాల్గొని అన్న క్యాంటీన్‌ను ప్రారంభించారు. అనంతరం పేద ప్రజలకు 5కే భోజనం అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి గారు మాట్లాడుతూ.. ఏపీలో గ్రామాలకు చేరుతున్న అన్న క్యాంటీన్లు మాన్య శ్రీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీ నుంచి 62 కొత్త అన్న క్యాంటీన్లు ప్రారంభం కానున్నాయని తెలిపారు. మొత్తం క్యాంటీన్లు: 269 కేవలం 5కే భోజనం కు ఇప్పటికే 8.80 కోట్ల మందికి లాభం ఇప్పటివరకు పట్టణాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న ఈ సేవలు ఇప్పుడు గ్రామాలకు కూడా విస్తరిస్తున్నాయని తెలిపారు. పేదల ఆకలి తీర్చే అద్భుత పథకం రోజుకు లక్షల మందికి భోజనం అందించే మహత్తర కార్యక్రమం ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యుత్ కార్మికుల కోసం పోరాటం

**ఎల్లారెడ్డి రూరల్, ఏప్రిల్ 15: పల్లె వెలుగు**

సమయమనేదే లేకుండా, ఎప్పుడు పడితే అప్పుడు పని చేసే నిరంతర శ్రామికులు విద్యుత్ కార్మికులు అని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయ ఆవరణలో సమ్మె కొనసాగిస్తున్న విద్యుత్ కార్మికులకు ఆయన మంగళవారం మద్దతు ప్రకటించారు. మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ సమయమనేదే లేకుండా, ఎప్పుడు పడితే అప్పుడు పని చేసే నిరంతర శ్రామికులు విద్యుత్ కార్మికులు అని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. ఎల్లారెడ్డి విద్యుత్ డివిజన్ కార్యాలయ ఆవరణలో సమ్మె కొనసాగిస్తున్న విద్యుత్ కార్మికులకు ఆయన మంగళవారం మద్దతు ప్రకటించారు. వారితో పాటే ఆందోళనలో పాల్గొని, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జాజాల మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ కార్మికుల సమస్యలపై వెంటనే స్పందించి, వారి కష్టాలు తొలగించామని గుర్తు చేశారు.

# కాంగ్రెస్ డీఎన్ఏలోనే దళిత వ్యతిరేకత -కాంగ్రెస్ మోసాలను ఎండగడుదాం

**హైదరాబాద్, ఏప్రిల్ 15 పల్లె వెలుగు**

అంబేద్కర్ జయంతివేడుకల్లో కేటీఆర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేదర్‌ను కాంగ్రెస్ పార్టీ రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తప్ప ఎప్పుడూ గౌరవించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసింది. ఎస్సీల రిజర్వేషన్లు 18 శాతానికి, ఎస్టీల రిజర్వేషన్లు 12 శాతానికి పెంచుతామని ఎన్నికలప్పుడు హామీ ఇచ్చి నమ్మకద్రోహం చేసింది. మే, జూన్ నెలల్లో ఎస్సీ, ఎస్టీల హకుల కోసం భారీ సభలు నిర్వహిస్తాం. కాంగ్రెస్ చేసిన మోసాలను గిరిజన తండాలు, దళితవాడలకు తీసుకెళ్లి ఎండగడుదాం. కేటీఆర్ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేదర్‌ను కాంగ్రెస్ పార్టీ రాజకీయ అవసరాల కోసం వాడుకోవడం తప్ప ఎప్పుడూ గౌరవించలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు విమర్శించారు. నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ కాలంలో ఆయనకు భారతరత్న ఇవ్వలేదని, కాంగ్రెస్సేతర ప్రభుత్వం వచ్చినప్పుడే ఆయనకు ఆ గౌరవం దకిందని గుర్తుచేశారు. చివరకు పార్లమెంట్ సెంట్రల్ హాల్‌లో ఆయన ఫొటో పెట్టేందుకు కూడా కాంగ్రెస్ ఒప్పుకోలేదని మండిపడ్డారు. 1952, 1954లో ఆయన పార్లమెంట్‌కు రాకుండా ఆ పార్టీ కుట్రలు చేసి ఓడించిందని విమర్శించారు. హిందూ కోడ్ బిల్లు విషయంలో మహిళలకు హకులు కల్పించాలని ఆయన చూస్తే, దానిని అడ్డుకున్నందుకు నిరసనగా అంబేద్కర్ తన మంత్రి పదవికి రాజీనామా చేశారని గుర్తుచేశారు. అంబేద్కర్ అంటే బీజేపీకి కూడా పట్టదని.. కులాలు, మతాల పేరుతో రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. 'బోధించు.. సమీకరించు.. పోరాడు' అనే బాబాసాహెబ్ నినాదంతో కేసీఆర్ లక్షల సంఖ్యలో ప్రజలను సమీకరించి, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆవశ్యకతను వివరించి, అడుగడుగునా పోరాడి చివరకు చావునోట్లో తలపెట్టి రాష్ట్రాన్ని సాధించారని కేటీఆర్ గుర్తుచేశారు. అంబేదర్ 135వ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్‌లో నిర్వహించిన వేడుకల్లో కేటీఆర్ పాల్గొని అంబేదర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'కేసీఆర్ ప్రతిష్ఠించిన 125 అడుగుల అంబేదర్ విగ్రహాన్ని చూసి కాంగ్రెస్ అసూయపడుతున్నది. 2023 డిసెంబర్ 7నాడు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, 2024 ఏప్రిల్ 14 నాడు అంబేదర్ విగ్రహాన్ని బందీ చేసి పెట్టింది. 2025లో కూడా అదే అకసుతో, ఇది కేసీఆర్ కట్టిన విగ్రహం, కేసీఆర్ ఆనవాళ్లు అనే ఉద్దేశంతో మళ్లీ బంధించి అవమానించింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. అందుకే మొన్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకత్వంలో ఒక నిర్ణయం తీసుకున్నాం. ఒకవేళ మీరుగానీ ఈసారి బాబాసాహెబ్‌ను మళ్లీ బందీ చేసి పెడితే, మేమే వస్తాం, వందలాదిగా, వేలాదిగా వచ్చి ఆ సంకెళ్లు బద్దలు కొడుతామని ఆ రోజు చేసిన హెచ్చరిక ఇవాళ ఫలించి, రాష్ట్ర ప్రభుత్వం అకడ ఏర్పాట్లు చేసింది. కేసీఆర్ కట్టించాడనే కారణంతో మహానుభావుడిని అవమానించడం రేవంత్‌ప్రభుత్వ దివాళాకోరుతనానికి నిదర్శనం' అని మండిపడ్డారు. 27 తర్వాత సభలు ఏప్రిల్ 27న పార్టీ ఆవిర్భావ దినోత్సవం, జగిత్యాలలో బహిరంగ సభ రెండు కార్యక్రమాల తర్వాత ఎస్సీ, ఎస్టీల కోసం సభలు ప్రారంభిద్దామని కేటీఆర్ తెలిపారు. కామారెడ్డి డిక్లరేషన్, చేవెళ్ల డిక్లరేషన్, వరంగల్ రైతు డిక్లరేషన్,



హైదరాబాద్ యువజన డిక్లరేషన్, విద్యార్థి డిక్లరేషన్, మహిళా డిక్లరేషన్.. ఇలా ప్రతి అంశంపై కాంగ్రెస్ చేసిన ప్రామిస్‌ల మీద మనం పకడ్బందీగా పోరాడాలని, డిక్లరేషన్లు విస్మరించడంపై ఆయా ప్రాంతాల్లో సభలు నిర్వహించి ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చారు. 125 ఫీట్ల విగ్రహం మాత్రమే కాదు, డాక్టర్ బాబాసాహెబ్ పేరు మన సెక్రటేరియట్‌కు కేసీఆర్ పెట్టారని గుర్తుచేశారు. పార్లమెంట్ కొత్త భవనానికి కూడా అంబేదర్ పేరు పెట్టాలని అసెంబ్లీలో తీర్మానం చేసిన ఏకైక ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని చెప్పారు. 'అంబేదర్ అంటే కొందరివాడు కాదు, ఈ దేశానికి రాజ్యాంగాన్ని ఇచ్చిన నాయకుడు, అణగారినవర్గాలకు గొంతు ఇచ్చిన నాయకుడు, మహిళలకు ఓటు హకు ఇచ్చిన నాయకుడు, మనకు రాష్ట్రాన్ని ఇచ్చిన నాయకుడు. అట్లాంటి నాయకుడి విగ్రహాన్ని హైదరాబాద్ నడిబొడ్డున ప్రతిష్ఠించిన ఘనత కేసీఆర్‌ది. అంబేదర్ గారు మహాత్మాగాంధీతో సమానంగా అందరివాడు. జై భీమ్, జై తెలంగాణ, జై కేసీఆర్ అనే నినాదంతో ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ మోసాన్ని ఎండగడుదాం. తప్పకుండా కాంగ్రెస్ పార్టీ దుర్మార్గపు ప్రభుత్వాన్ని అడుగడుగునా ఎదురొందాం' అని కేటీఆర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస్‌యాదవ్, గంగుల కమలాకర్, ప్రశాంత్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ ఎంపీలు రావుల చంద్రశేఖర్‌రెడ్డి, బడుగుల లింగయ్యయాదవ్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్, మహమూద్ అలీ, పొన్నాల లక్ష్మయ్య, ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, చెరుకు సుధాకర్, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్, బీజేపీ దొందూదొందే: సిరికొండ అంబేద్కర్‌కు కాంగ్రెస్, బీజేపీ పార్టీలు గౌరవం ఇవ్వడం లేదని, ఆయనకు సముచిత గౌరవం ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ ఒక్కటేనని శాసన మండలిలో ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి చెప్పారు. దేశంలో ఎకడాలేని విధంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటుచేయడంతో పాటు సచివాలయానికి ఆయన పేరును కేసీఆర్ పెట్టారని గుర్తుచేశారు. ఏ స్ఫూర్తితో దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందో, ఏ స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం వచ్చిందో, అదేస్థాయిలో కిందిస్థాయి వర్గాల వరకు సంక్షేమ పథకాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. సమున్నత గౌరవం ఇచ్చింది కేసీఆరే: ఆర్ఎస్పీ దేశ చరిత్రలో అంబేదర్‌కు ఎవరూ ఇవ్వనంత సమున్నత గౌరవం తెలంగాణలో కేసీఆర్ ఇచ్చారని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ గుర్తుచేశారు. విదేశాల్లో తెలంగాణ బిడ్డలు చదువుకుంటున్నారంటే అందుకు కారణం కేసీఆరే అని పేర్కొన్నారు. దేశం ముకలుచెకలు కాకుండా ఉంది అంటే కేవలం అంబేదర్ రాసిన రాజ్యాంగం వల్లేనని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో రాజ్యాంగం ప్రమాదంలో పడిందని, రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో హేట్ స్పీచ్ బిల్లుతో మనిషి హకులను కాలరాసేందుకు సిద్ధమయ్యారని మండిపడ్డారు. మళ్లీ బీఆర్ఎస్ రావాలి : కొప్పుల ఎస్సీ వర్గాల కోసం కేసీఆర్ సర్కార్ అనేక సంక్షేమ పథకాలు తెచ్చిందని, కాంగ్రెస్ సర్కార్ వాటిని అమలుచేయకుండా మోసంచేసిందని మాజీ మంత్రి కొప్పుల విమర్శించారు. అంబేదర్‌కు కాంగ్రెస్ గౌరవం ఇవ్వడం లేదని ఆరోపించారు. తెలంగాణ సాధించిన కేసీఆర్ నాయకత్వంలో తిరిగి బీఆర్ఎస్ అధికారంలో రావాలని ఆకాంక్షించారు. గురుకుల పాఠశాలలు తెచ్చి పేద వర్గాలకు ధైర్యం ఇచ్చిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. వారు దేశ సంపద : గంగుల అంబేదర్, బాబూ జగ్జీవన్‌రామ్ వంటి మహానుభావులు దేశ సంపద అని మాజీ మంత్రి గంగుల కమలాకర్ పేర్కొన్నారు. అంబేదర్ కలలను నిజం చేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. భారతదేశంలో ఎకడా లేని విధంగా వెయ్యికి పైగా గురుకులాలు కేసీఆర్ ఏర్పాటుచేసి, బడుగు బలహీనవర్గాలకు నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకొచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ పార్టీ బీసీలకు ఇచ్చిన హామీలు అమలు అయ్యేంత వరకు కేటీఆర్ నాయకత్వంలో పోరాటం చేస్తామని హెచ్చరించారు. దళితులు, అంబేద్కర్‌ను అవమానిస్తున్న కాంగ్రెస్ దళితబంధు కింద కేసీఆర్ 10లక్షలు ఇస్తే, తాము 12లక్షలు ఇస్తామని చెప్పి ఆ సీమ్‌కు అంబేదర్ అభయహస్తం అని పేరు పెట్టి దానిని అమలుచేయకుండా అటు దళితులను, ఇటు అంబేద్కర్‌ను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అవమానిస్తున్నదని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. దళితబంధు, రైతుబంధు లాంటి పథకాలు తేవాలంటే నాయకుడికి కలేజా ఉండాలని, ఆ కలేజా ఉన్న నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. చేవెళ్లలో మల్లికార్జున ఖర్గేను పిలిచి ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. ఎస్సీలకు 16 శాతం ఉన్న రిజర్వేషన్లను 18శాతానికి, ఎస్టీలకు 10శాతం నుంచి 12శాతానికి పెంచుతామని హామీ ఇచ్చి రెండున్నరేండ్లు గడుస్తున్నా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. మిగతా వర్గాలకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తే, ఎస్సీ, ఎస్టీలకు రూ.6 లక్షలు ఇస్తామని, స్థలం లేకపోయినా ప్రభుత్వమే ఇస్తుందని చెప్పి విస్మరించారని నిప్పులు చెరిగారు. 10వ తరగతి నుంచి పీహెచ్‌డీ వరకు ఇస్తామన్న నగదు ప్రోత్సాహకాలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆర్టికల్-3 లేకపోతే తెలంగాణ రాష్ట్రం లేదు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆర్టికల్-3 ప్రవేశపెట్టకపోయి ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పడేది కాదని కేటీఆర్ పేర్కొన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వెయ్యికి పైగా గురుకులాలు పెట్టిందని, దాదాపు 6.5 లక్షల మంది పిల్లలకు, సంవత్సరానికి ఒకొకరిపై రూ.1.25 లక్షల చొప్పున ఖర్చు చేస్తూ వారిని ప్రపంచంతో పోటీపడే పౌరులుగా తీర్చిదిద్దాలని సంకల్పించిందని చెప్పారు. కానీ, ఇవాళ రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వాటిని సరిగ్గా నిర్వహించలేకపోతున్నదని, ఆ గురుకులాల్లో మరణమృదంగం మోగుతున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. ఆహార కల్తీ, ఆత్మహత్యల వల్ల 130 మందికిపైగా విద్యార్థులు మృత్యువాతపడటం దౌర్భాగ్యమని విమర్శించారు. అంబేద్కర్ ఆశయాలకు విరుద్ధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్నది. అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే కేసీఆర్‌పై అక్కసుతో ఆ మహానుభావుడి విగ్రహాన్ని బందీ చేసి అవమానించింది. మొన్న బీఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకత్వంలో మేము చేసిన హెచ్చరిక ఫలించి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది.

# ఇంటర్ ఫలితాలలో అనంత విద్యార్థుల ప్రభంజనం





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఏప్రిల్15 పల్లె వెలుగు**

ఇంటర్ ఫలితాలలో ఆళ్లగడ్డ పట్టణంలోని అనంత జూనియర్ కళాశాల విద్యార్థిని విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు రెండవ సంవత్సరం ఫలితాలలో ఏ . ప్రద్యుష్ రెడ్డి (ఎంపీసీ ) 976/1000 మార్కులు సాధించి కళాశాల టాపర్గా నిలిచారు అదే విధంగా మొదటి సంవత్సరం నందు వి శ్రీ వైష్ణవి (ఎంపీసీ ) 436/ 470 మార్కులను సాధించి మొదటి సంవత్సరం కళాశాల టాపర్గా నిలిచారు అదే విధంగా రెండవ మరియు మొదటి ఎంపీసీ విభాగం నందు 100% ఉత్తీర్ణత మరియు బైపిసి మరియు సిఇసి విభాగం నందు 80%తో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులను అనంత విద్య సంస్థల అధినేత అనంత రామసుబ్బారెడ్డి సత్కరించి, అభినందించారు ఈ కార్యక్రమంలో అనంత విద్యాసంస్థల డైరెక్టర్ విజయలక్ష్మి మరియు ఇంటర్ కళాశాల ప్రిన్సిపల్ కే. శంకరాచారి డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ కే. నరసింహులు అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆధునికీకరణ సరే.. రైళ్ల హాల్టింగులకు మోక్షం ఎప్పుడు




**మంచిర్యాల జిల్లా, తాండూర్ పల్లె వెలుగు**

మూడు మండలాలకు కూడలిగా ఉన్న మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రెచిని రోడ్ రైల్వే స్టేషన్ అలంకార ప్రాయంగా మారింది. మూడు మండలాలకు కూడలిగా ఉన్న మంచిర్యాల జిల్లా తాండూర్ మండలం రెచిని రోడ్ రైల్వే స్టేషన్ అలంకార ప్రాయంగా మారింది. ఒకప్పుడు నిత్యం ప్రయాణికులతో కళకళలాడిన ఈ రైల్వే స్టేషన్ నేడు ఒకటి, రెండు రైళ్ల హాల్టింగ్‌లకే పరిమితమై ప్రయాణికులకు పరీక్షలు పెడుతోంది. కరోనా విపత్తు సమయంలో కొన్ని, రైల్వేస్టేషన్ ఆధునికరణ పనుల పేరిట మరికొన్ని రైళ్ల హాల్టింగ్ లను ఎత్తివేశారు. దీంతో ప్రజలు బెల్లంపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్లకు వెళ్లి తమ రాకపోకలను కొనసాగించాల్సి వస్తోంది. కోట్ల రూపాయలతో ఆధునీకరణ పనులు రేచిని రోడ్ రైల్వే స్టేషన్‌ను కేంద్ర రైల్వే శాఖ ఇటీవల కోట్ల రూపాయలు వెచ్చించి ఆధునీకరణ పనులు చేపట్టింది. నూతన బుకింగ్, సిగ్నల్ బిల్డింగ్ నిర్మాణం, నూతన ఫ్లాట్ ఫామ్ ఏర్పాటు, రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి తో పాటు ఎన్నో రకాల సౌకర్యాలు కల్పించింది. రైల్వే స్టేషన్ ను ఆధునికరించినప్పటికీ అందుకు తగ్గట్లుగా సేవలను అందుబాటులోకి తీసుకురావడంలో రైల్వే అధికారులు తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నారు. దీంతో ప్రయాణికులకు రైలు కష్టాలు తప్పడం లేదు. రైళ్ల హాల్డింగులపై ఉదాసీనత రేచిని రోడ్డు రైల్వే స్టేషన్‌లో గతంలో భాగ్యనగర్ ఎక్స్‌ప్రెస్, ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్, రామగిరి ప్యాసింజర్, సింగరేణి ప్యాసింజర్, పుష్‌పుల్, జమ్ముతావి ఎక్స్‌ప్రెస్, నాగపూర్ సూపర్ ఫాస్ట్ ప్యాసింజర్‌తో పాటు పలు రైళ్లు ఇక్కడ ఆగేవి. కరోనా విపత్తు సమయంలో ఈ రైళ్ల హాల్టింగ్ లను ఎత్తివేశారు. ఆ తరువాత భాగ్యనగర్, పుష్‌పుల్ ప్యాసింజర్లను ఇటీవల కాలంలో ఇంటర్‌సిటీ రైళ్ల హాల్టింగ్‌లను పునరుద్ధరించారు. కానీ పేద మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటులో ఉండే సింగరేణి, రామగిరి ప్యాసింజర్ల హాల్టింగ్ లు కల్పించడంలో పట్టింపు లేకుండా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి సింగరేణి, రామగిరి ప్యాపింబర్ల హాల్టింగులను పునరుద్ధరించాలని కోరుతున్నారు.

# దేశ భక్తి స్ఫూర్తి లభించే కేంద్రంగా కందకుర్తి

**రెంజల్, ఏప్రిల్ 15: పల్లె వెలుగు**



ఆర్‌ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ బలిరాం హెడ్గేవార్ పూర్వీకుల గ్రామం కందకుర్తి చరిత్రలో నిలిచిపోతుందని, మట్టిలోని ప్రతి అణువూ.. దేశ భక్తి గల సమాజ నిర్మాణం, ప్రేరణ కోసం స్ఫూర్తిని నింపింది ఇక్కడేనని ఆర్‌ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్‌భగవత్ అన్నారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో నిర్మించిన శ్రీ కేశవ స్ఫూర్తి మందిరాన్ని మోహన్‌భగవత్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఆర్‌ఎస్ఎస్ సర్‌సంఘ్ చాలక్ మోహన్ భగవత్ కందకుర్తిలో శ్రీ కేశవ స్ఫూర్తి మందిరం ప్రారంభం ఆర్‌ఎస్ఎస్ వ్యవస్థాపకుడు డాక్టర్ బలిరాం హెడ్గేవార్ పూర్వీకుల గ్రామం కందకుర్తి చరిత్రలో నిలిచిపోతుందని, మట్టిలోని ప్రతి అణువూ.. దేశ భక్తి గల సమాజ నిర్మాణం, ప్రేరణ కోసం స్ఫూర్తిని నింపింది ఇక్కడేనని ఆర్‌ఎస్ఎస్ సర్‌సంఘ్‌చాలక్ మోహన్‌భగవత్ అన్నారు. నిజామాబాద్ జిల్లా రెంజల్ మండలంలోని కందకుర్తి గ్రామంలో నిర్మించిన శ్రీ కేశవ స్ఫూర్తి మందిరాన్ని మోహన్‌భగవత్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com